




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి: 04 సంచిక: 218 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 18 బుధవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-







## మహాగణపతి నిమజ్జనం..

భారీగా తరలివచ్చిన భక్త జనం

కన్నుల పండువగా శోభాయాత్ర

గణపతి బప్పా మోరియా నినాదాలతో

మారుమోగిన హుస్సేన్ సాగర్

నిమజ్జనంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: భక్తి శ్రద్ధలతో 11రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడు...గంగమ్మ ఒడికి చేరాడు...జైబోళో గణేశ్ మహారాజ్, గణపతి బప్ప మోరియా నినాదాలతో మారెమోగిన నిమజ్జన ఘాట్లు...ఖైరతాబాద్ గణేషుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు.

## తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

తెలంగాణ భవన్‌లో అభిషేకించిన కేటీఆర్

తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై నిరసన

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ నాయకుల నిర్బంధం ఎక్కడికక్కడ అరెస్ట్

రాష్ట్రంలో నిర్బంధ పాలన : గెల్లు శ్రీనివాస్ యాదవ్

2



## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

20 ఎంబి అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ,

టెలిఫోన్ సౌకర్యం : మంత్రి శ్రీధర్ బాబు



కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

2

త్యాగాలు, ఆత్మబలిదానాలతో

## తెలంగాణకు స్వాతంత్ర్యం

మతోన్మాద మజ్లిస్ పార్టీకి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

ప్రజలను మోసం చేస్తున్న రెండు పార్టీలు

తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర రథసారధి కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళు లర్పించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవ శు భకాంక్షలు. గత రెండేండ్లుగా భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా, ఘనంగా నిర్వహిస్తోంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకుంటున్నాం. నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణ రాష్ట్రానికి విమోచనం లభించిన రోజు.

వేలాది మంది ప్రజలు వీరోచిత పోరాటం చేసి అనేక త్యాగాలు, ఆత్మబలిదానాలతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. దేశమంతా 1947 ఆగస్టు 15కి స్వాతంత్ర్యం సిద్ధిస్తే.. మన తెలంగాణ రాష్ట్రానికి 13 నెలలు ఆలస్యంగా 1948 సెప్టెంబరు 17న



స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం నవాబు పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటం చేశారు. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామాల్లోకి వెళ్లి స్త్రీల మీద అత్యాచారాలు, లూటీలు చేసి అరాచకాలకు పాల్పడ్డారు. భారత ప్రభుత్వంలో అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ పై సైనిక చర్య చేపట్టి నిజాం సైన్యాన్ని ఓడించి, తెలంగాణలో మూడు రంగుల జెండాను ఎగురవేయడం జరిగింది. నేటి సెప్టెంబరు 17 చాలా ప్రత్యేకమైనది. విశ్వకర్మ

నేను ఫామ్ హౌస్ సీఎంను కాదు'...

## పని చేసే ముఖ్యమంత్రిని

ఢిల్లీ పర్యటనలపై కొందరు విమర్శలు చేస్తున్నారు

తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం

రాచరిక వ్యవస్థను కూలదోసి..

.ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు ఘన నివాళి

ప్రజలే రాష్ట్ర ప్రస్థానానికి నావికులు

సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 17, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

'అందుకే ఆ పేరు పెట్టాం'

'తెలంగాణ ప్రస్థానంలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన

మిగతా 2లో

## త్యాగాలు, ఆత్మబలిదానాలతో తెలంగాణకు స్వాతంత్ర్యం

జయంతి, వినాయక నిమజ్జన మహోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం. అందుకే, చాలా పవిత్రమైన రోజు. వినాయక నవరాత్రి ఉత్సవాలను దేశమంతా ఘనంగా నిర్వహించుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా తెలంగాణ విమోచన ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. అయితే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు రజాకార్ల వారసత్వంగా ఉన్న, మతోన్మాద మజ్లిస్ పార్టీకి కొమ్ముకాస్తున్నాయి. మజ్లిస్ పార్టీ అడుగులకు మడుగులొత్తుతూ, దివాళాకోరు రాజకీయాలతో తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిన సెప్టెంబరు 17న విమోచన దినోత్సవాలను నిర్వహించకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చర్యలను తిప్పికొట్టాలని అన్నారు.

## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

**కరీంనగర్, సెప్టెంబర్ 17** కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు( పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను ఫైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ ఫైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో ఫైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.

## అప్పులపై తప్పుడు లెక్క

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 17: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పులపై తప్పుడు లెక్కలు చెప్తున్నారని, తన చేతగాని తనాన్ని గత ప్రభుత్వాలపై రుద్దడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే మాట్లాడటం, రాష్ట్ర ప్రతిష్ఠను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా రాష్ట్ర భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ముందు అబద్ధాలను వల్లెవేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంపై రూ.6.85 లక్షల కోట్ల అప్పు ఉన్నదనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు చెప్తారని ప్రశ్నించారు. పబ్లిక్ మీటింగ్‌ల్లో, ప్రచారసభల్లో, 16వ ఆర్థిక సంఘం ముందు చివరికి ప్రజాపాలన దినోత్సవ వేదికగా అదే తొండివాదన వినిపించడం వల్ల రాష్టానికి వచ్చే ప్రయోజనం ఏమిటని నిలదీశారు.తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కోసం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా వివరించామని చెప్పారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి ఎన్ని ఆస్తులు, ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా అసెంబ్లీ వేదికగా వివరించామని గుర్తుచేశారు. అయినా రూ.6.85 లక్షల కోట్ల అప్పు ఉన్నదని, రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం ఏమిటని మండిపడ్డారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసిందని ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి తగునా? ఇది పాపం కాదా? అని ప్రశ్నించారు. కేవలం అప్పుల గురించి మాట్లాడుతున్నారు కానీ, తెలంగాణ దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.

# నేను ఫామ్ హౌస్ సీఎంను కాదు' పని చేసే ముఖ్యమంత్రిని

రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటివరకూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంబోధిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం. లోతైన ఆలోచన తర్వాత 'ప్రజా పాలన దినోత్సవం'గా ఈ రోజును జరుపుకోవడం సముచితంగా ఉంటుందని భావించాం. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి... ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారు. ఇది తెలంగాణ ప్రజల విజయం. ఇందులో రాజకీయాలకు తావులేదు. రాజకీయ ప్రయోజన కోణంలో దీనిని చూడటం అవివేకం అవుతుంది. అందుకే ఆ పేరు పెట్టాం.' అని సీఎం రేవంత్ వివరించారు.

'ఫామ్ హౌస్ సీఎంను కాదు' 'ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలి. మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు యత్నిస్తున్నాం. నా ఢిల్లీ పర్యటనల మీద విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేనేం ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు... పని చేసే ముఖ్యమంత్రిని. ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్"గా బ్రాండ్ చేస్తున్నాం. యువత భవితకు పెనుసవాలుగా మారిన మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా ఉంటున్నాం. టీ - న్యాబ్ బలోపేతం చేశాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతలో నైపుణ్యాలకు పదునుపెట్టి... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇవ్వబోతున్నాం. గత పదేళ్ల పాలకుల పాపంతో ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోయింది. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం. ఇది ఓ ప్రకృతి యజ్ఞం. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో తాను ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు.లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు.సెప్టెంబర్ 17 ఇకపై ప్రజాపాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 తెలంగాణ భవన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం క్షీరాభిషేకం చేశారు. సచివాలయం ఎదురు గా తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి తెలంగాణ భవన్‌లో ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 'జైతెలంగాణ, జైజై తెలంగాణ'.. 'జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు', 'సిగ్గు చేటు సిగ్గు చేటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గు చేటు', 'సిగ్గు సిగ్గు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు సిగ్గు సిగ్గు'.. 'వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి'.. అంటూ గులాబీ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో తెలంగాణ భవన్, దాని పరిసరాలు దద్దరిల్లాయి.

జాతీయ జెండా ఆవిష్కరణ

సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పాటిస్తూ తెలంగాణభవన్ లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ శ్రేణులంతా కలిసి జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ,జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ కవిత పాల్గొన్నారు.

ఎక్కడికక్కడ బీఆర్ఎస్వీ నేతల అరెస్ట్

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వర కు పోలీస్ స్టేషన్లలో ఉంచి వదిలేశారు. జా తీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారని, ఆ కార్యక్రమానికి వెళు _న్నామని చెప్పినా వినకుండా పోలీసులు అరెస్ట్ చేసినట్టు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగబాలు, పడాల సతీశ్ తెలిపారు. వీరిని వేర్వేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించా రు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పదేపదే ప్రజాపాలన అని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, అన్ని వర్గాలపై నిర్బంధాలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

# వెళ్లి మళ్లీ రావయ్య



తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం ఆద్యంతం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది. 10 రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న భారీ గణేశుడు, గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. 70 అడుగుల ఎత్తులో భారీ కాయుడై, ప్రపంచ రికార్డు సృష్టించిన బొజ్జ గణపయ్య సాగర్? గర్భంలో నిమజ్జనమయ్యాడు. ఆ క్రతువు చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు బారులు తీరారు. దీంతో నగర నడిబొడ్డున సాగర ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. జై బోలో గణేశ్? మహరాజ్?కీ జై అంటూ జయజయధ్వానాలు మార్మోగాయి. భక్తజనం చూస్తుండగానే కనురెప్ప పాటు కాలంలో గంగమ్మ ఒడిలోకి ఆ పార్వతీ పుత్రుడు చేరుకున్నాడు.

కనులపండువగా శోభాయాత్ర : 70 ఏళ్లుగా ఖైరతాబాద్‌లో వివిధ రూపాల్లో పూజలందుకున్న గణేశుడు, ఈసారి 70 అడుగుల మట్టి ప్రతిమతో ప్రపంచంలోనే ఎత్తయిన మట్టి గణపతిగా రికార్డుకు ఎక్కాడు. స్వామికి ఓ వైపు రాహుకేతుల విగ్రహాలు, మరోవైపు అయోధ్యలో కొలువైన బాలరాముడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉక్కు, మట్టితో చేసిన ఈ భారీ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మట్టి విగ్రహంగా నిలిచి భక్తులను మరింత ఆకట్టుకుంది. ఇక ప్రధాన గణపతి మండపానికి ఓవైపు శ్రీనివాస కల్యాణం, మరోవైపు శివపార్వతుల కల్యాణ ఘట్టాలకు సంబంధించిన ప్రతిమలను చిన్న మండపాల్లో ఏర్పాటు చేయటం విశేషం.తొలుత ఆయా విగ్రహాలను టస్కర్?లపైకి చేర్చి, అనంతరం భారీ క్రేన్ సహాయంతో ప్రధాన విగ్రహాన్ని (బడా గణేశ్) టస్కర్ పైకి చేర్చారు. గణపతిని టస్కర్ పైకి చేర్చిన తర్వాత వెల్డింగ్ పనులకే దాదాపు 4 గంటల సమయం పట్టింది. అనంతరం శోభాయాత్ర బయల్దేరే ముందు ఖైరతాబాద్ గణపతికి మరోమారు పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్, సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి, సెక్రటేరియట్ మీదుగా సాగర తీరానికి ఖైరతాబాద్ గణనాథుడి శోభాయాత్ర వైభవంగా సాగింది. ఈ క్రతువును కనులారా వీక్షించేందుకు తరలిన భక్తజనంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో భారీగా రద్దీ ఏర్పడింది. ముందెన్నడూ లేనంతగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ని ప్రభుత్వ పలు కార్యాలయాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ త్రివర్ణ పతాకాని ఆవిష్కరించారు. రాష్ట్రంలో 17వ తారీకు నుండి వారం రోజుల పాటు ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుంది. పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకట్ రాములు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ల ద్వారా అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకం ద్వారా 500 కే సబ్సిడీ సిలిండర్ పత్రాలను పంపిణీ చేయబడతాయని. అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకట రాములు, పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి పటేల్, అలుగుల సత్యనారాయణ, విగ్రం వేణుగోపాల్ గౌడ్, ఆర్ ఎన్ సంతోష్, సుభాష్ గౌడ్, సాకలి నారాయణ, లొద్ద లక్ష్మయ్య, నరసింహా చారి, పున్నయ్య, అంగన్వాడి టీచర్లు సరళ, స్వరూప, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అయినాపూర్ నుండి రాంసాగర్ గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మించాలి - మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామం నుండి రాంసాగర్ పెదరాజపేట పెద్ద చెరువుకు వెళ్లేదారిలో వాగు ఉండడం వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నదని ప్రభుత్వం ఆదుకొని బ్రిడ్జి నిర్మించాలని అయినాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం రోజున అక్కడి రైతులతో కలిసి వాగును పరిశీలించి మాట్లాడుతూ అయినాపూర్ గ్రామానికి సంబంధించిన 50 శాతం మంది రైతులు అదే రోడ్డు నుండి తమ వ్యవసాయ పొలాలకు వస్తూ పోతూ ఉంటారని ఎక్కువ వర్షం పడి వరద పోవడం వల్ల రవాణాకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటే కొమురవెల్లి నుండి రాంసాగర్ గ్రామం నుండి వచ్చి పోవాలంటే చాలా కిలోమీటర్లు పోవాల్సి వస్తుందని వ్యవసాయ పొలాల వద్దకు వరి కోత మిషన్లు గానీ వ్యవసాయ కూలీలను తీసుకుపోవడానికి ఆటోలు వెళ్లాలంటే చాలా దూరం నుండి తిరిగి రావాల్సి వస్తుందని ఇదే దారి నుండి అయినాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు 0.3 కెపాసిటీ గల పెద్ద చెరువు ఉన్నదని అక్కడి మత్స్యకారులు కూడా వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉన్నదని ఆయన అన్నారు. వాగు నుండి అధిక వరద పోవడం వల్ల వ్యవసాయ పొలాల వద్దకు మహిళ రైతులు



వెళ్లాలంటే చాలా ప్రమాదకరంగా ఉన్నదని రమణారెడ్డి అన్నారు. అయినాపూర్ నుండి రాంసాగర్, పెదరాజుపేట గ్రామాలకు వెళ్లే ప్రజలకు రైతులకు షార్ట్ కట్ ఈ రోడ్డు అందరికీ ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఇదే రోడ్డులో బ్రిడ్జి నిర్మించాలని చెరుకు రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాగిత మోహన్ రెడ్డి, దండు నరసింహులు, ఏర్పుల కనకయ్య, కొమ్ము రాములు, ఏర్పుల గోపాల్, దండు రవి, బొమ్మకంటి స్వామి, కొమ్ము కనకయ్య, బక్కి రాందాస్, కొమ్ము యాదయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు.

**అక్షర విజేత చెన్నారావుపేట** వరంగల్ జిల్లా చేన్నారావుపేట మండలానికి వచ్చిన నూతన ఎస్సై శ్రీ రాకేష్ రెడ్డి ని ఉప్పరపల్లి కాలామ్స్ ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వారికి వివరించారు ఈ సందర్భంగా ఎస్సై రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాడిన ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తప్పవని, గ్రామాలలో పెట్రోలింగ్ తప్పనిసరి చేస్తామని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, పోలీసువారికి సమాచారాన్ని ఇవ్వాలని, వారు సూచించారు, ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష




కార్యదర్శులు ఎండి భాషమియా, పరికి మధుకర్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, ఫౌండేషన్ సభ్యులు కుక్కల రాజు,కుర్రు రవికుమార్, రెడ్డబోయిన ఓదేలు తదితరులు పాల్గొన్నారు,

# న్యూ లక్ష్మీపురం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**క్రమ శిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం -**

**అక్షర విజేత ముదిగొండ :-**మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ డి మధు సూధన్ నాయక్.. ఈ సందర్భంగా సుమారు గంటన్నర సేపు పదవ తరగతి విద్యార్థినులతో విద్య పై ప్రేరణ కలిగించే అంశాలను ముఖా ముఖి మాట్లాడుతూ బాగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని పదవ తరగతి అనేది విద్యార్థి దశలో ఒక మలుపు అని అన్నారు.. హాస్టల్లో చదివే విద్యార్థినులు బాగా చదువుకోవాలని ముఖ్యంగా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, గ్రామీణ ప్రాంతం నుండి, పేదరికం నుండి వచ్చిన వారే ఎక్కువ ఉంటారని, విద్యార్థులు సైతం అదే రీతిన కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానం పొందాలని అన్నారు. కష్టపడి చదివితే జీవితంలో స్థిరపడవచ్చు అని చెప్తూ.. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సూక్తిని విద్యార్థులకు బోధిస్తూ “లక్ష్యానికి అడ్డం వచ్చేది, లక్ష్యాన్ని దూరం జరిపేది ఏదైనా విషం తో సమానమని“



అన్నారు.. అలాగే ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు చూసాను కానీ న్యూ లక్ష్మీపురం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు చాలా చురుకుగా అభినయంగా క్రమ శిక్షణతో ఉన్నారని.. అధ్యాపక బృందం చాలా అద్భుతంగా క్రమ శిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను, నాణ్యమైన పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నారని అభినందించారు.. అనంతరం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మరియు విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని విద్యార్థినులతో ముఖాముఖి కలిసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సెప్టెంబర్ 17 సందర్భంగా మంగళవారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామ్య యుగంలోకి ప్రవేశించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు రహత్ అలీ, సైదులు, జయప్రకాశం, రైజ్, ప్రదీప్, మురళి, దేవేందర్ నాయక్, కృష్ణయ్య, జగమంతు, రవి, జంగిర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ సీపీఐ పార్టీ



కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ పల్లా దేవేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీలదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పనులకు త్వరలో శ్రీకారం

**మహేశ్వరాన్ని మున్సిపాలిటీగా చేస్తాం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వేం నరేందర్ రెడ్డితో కేఎల్ఆర్ చర్చ**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి జరగబోతుందని పదేపదే కేఎల్ఆర్ చెప్పిన మాటలు నిజం కాబోతున్నాయి.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కాసేపు భేటీ అయ్యారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీలో విద్య, వైద్య, మెట్రో, రహదారుల అభివృద్ధిపై కేఎల్ఆర్ విజన్ తో వెళ్తున్నారని దానికి అనుగుణంగా భవిష్యత్ లో పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ శశాంకశర్మ, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చితే మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతుల కల్పన పెరుగుతుందని కేఎల్ఆర్ చెప్పారు.విదేశాల్లో ఉన్న మెరగైన విద్యసంస్థలను ఫోర్త్ సిటీలో నెలకొల్పి మన



విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతామని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, అన్నారు. భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, రాజునాయక్, సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు పరిశుభ్రత అందరి బాధ్యత...




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ నరసింహ కమిషనర్ భాస్కర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలో స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా మాస్ క్లీనింగ్ డ్రైవ్, స్వచ్ఛత ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలి, కౌన్సిలర్లు, కౌన్సిలర్లలు, పురపాలక సిబ్బంది, మహిళా సంఘాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం....



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని బీఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బస్ స్టేషన్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎర్ర యల్లమ్మ మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...**

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్ర బాల్లయ్య భార్య యల్లమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో యల్లమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం యల్లమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......యల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.యల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మీపతి, రమావత్ తూలిసిరామ్,పేట వెంకటయ్య,శేఖర్,తదితరులు ఉన్నారు.



## పెద్ద శంకరంపేట్ ప్రియాంక కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీలో చిన్నపిల్లలు ఏర్పాటు చేసిన గణపతి నిమర్జనం అంగరంగ వైభవంగా జరిగాయి చిన్నపిల్లలు ఏర్పాటు చేసిన గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో పిల్లలందరూ తొమ్మిది రోజులు కంకణ బద్ధులై ఒక్క పూట భోజనం చేస్తూ కఠిన దీక్ష చేశారు పిల్లల దీక్షలు చూసి తల్లిదండ్రులు కూడా వాళ్ళ దీక్షను చూసి వాళ్లకు సాయ సాకారాలు అందిస్తూ వాళ్ళ దీక్షను ముందుకు తీసుకెళ్లారు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు మాకు దొరకడం వలన ఎంతో ఘనంగా మా హిందూ పండుగలని ఘనంగా జరుపుకోవడానికి వీలవుతుందని ఇలాంటి పిల్లలు దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు పిల్లలు తల్లిదండ్రులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు సాయంత్రం నిమర్జనం కార్యక్రమంలో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు అక్కచెల్లెళ్లు డ్రెస్ కోడ్ పాటించాలి పిల్లల నిమజ్జనం కార్యక్రమాలు చూసి తల్లిదండ్రులు చాలా ఘోరంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రియాంక కాలనీ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జనాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వేడుకల్లో వేం నరేందర్ రెడ్డి**

**రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్యలోకి వచ్చాం కేఎల్ఆర్**

**అక్షర విజేత మహేశ్వరం**స్వాతంత్ర్య సమరయోధులు ఎంతో మంది నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడి భారత ప్రభుత్వంలో విలీనం అయ్యేలా ఎంతో మంది కృషి చేశారని సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... నిజాం నవాబు పాలనకు విముక్తి కలిగి ప్రజాస్వామ్య, స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న రోజు సెప్టెంబర్ 17 అన్నారు. తెలంగాణను సాధించుకుని స్వయం పాలన దిశగా అడుగులు వేస్తూ... సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజాపాలన సాగుతుందన్నారు. పేదలకు, అర్హులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ... తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకుంటుందని కే. లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సహా స్థానికులు పాల్గొన్నారు.



## తెలుగు తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన జాతీయ సమైక్యత దినం సందర్భంగా, ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,అనంతరం సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ, విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ చందన చెరువు కట్ట పైన గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళు ర్పించారు.కార్యక్రమంలోమీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి ,మీర్ పేట్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల.కామేష్ రెడ్డి ,కార్పొరేటర్లు,కో–ఆప్షన్ సభ్యురాలు స్నేహాలత,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కీలకమైన రోజని, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిని పొందిన రోజు

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమం తీవ్రమైందని, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం ఇందులో కీలక పాత్ర పోషించారని, బండి యాదగిరి రాసిన బండేనక బండి కట్టి.....పాట తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరో మెట్టు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ



అక్షరవిజేత, నల్గొండ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే నని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కీలకమైన రోజని, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిని పొందిన రోజు సెప్టెంబర్ 17 అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశం ఇస్తూ.... ఆగస్టు 15, 1947 న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థనానికి రాలేదని అప్పటి నిజాము హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించారని, నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య వ్యవస్థకు, జాగిర్దారి విధానం, వేట్టి చాకిరి, బలవంతంగా పన్నులు వసూలు చేయడం, రజాకారుల దాస్టికం, ఆగడాలను తెలంగాణ ప్రజలు భరించలేక నిజామ్ వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించారని, రైతులు, మహిళలు, సకలజనులు ఏకమై హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్లో విలీనం చేయాలని సాయిధ పోరాటాన్ని ఉదృతం చేశారన్నారు. ఇందుకోసం నాటి ఆంధ్ర జన కేంద్ర సభ, ఆంధ్ర మహాసభలో పనిచేసిన మహానుభావులు ఎందరో తెలంగాణ ప్రజలను చైతన్య పరచారని, ప్రత్యేకించి తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భీంరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, జిట్టా రామచంద్రారెడ్డి, సుశీలాదేవి, సుద్దాల హనుమంతు, బొందుగుల నారాయణరెడ్డి వంటి ఎంతోమంది త్యాగధనులు తెలంగాణలో స్వతంత్ర ఉద్యమాన్ని ప్రభావితం చేశారన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రమైందని, చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఇందులో కీలక పాత్ర పోషించారని, బండి యాదగిరి రాసిన బండేనక బండి కట్టి.....పాట తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరో మెట్టు ఎక్కించగా, నల్గొండ జిల్లాకు చెందిన సుద్ధాల హనుమంతు వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ పాలబుగ్గల జీతగాడ.... అనే పాట సాయిధ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు దోహద పడిందని అన్నారు. భూస్వామ్య, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నల్గొండ జిల్లాలోని అనేక గ్రామాలు గుండ్రంపల్లి, కడవెండి, రావులపెంట, ఎనిమిది గూడెం, ప్రాంతాలు కేంద్ర బిందువులుగా నిలిచాయని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకారులు, జమీందారుల దాడులు పెరుగుతున్నాయని గ్రహించి అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు సైన్యాన్ని రంగంలోకి దింపి భారత యూనియన్ లో విలీనం చేశారని తెలిపారు. 1948, 17 సెప్టెంబర్ న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేస్తూ నిజాం ప్రకటించారని అందుకే ఈ రోజున ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. తదనంతరం 1952 లో సార్వత్రిక ఎన్నికలు జరగడం అనంతరం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు కావడం, తెలంగాణకు ఆన్యాయం జరుగుతున్నదని గ్రహించిన తెలంగాణ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిందని, ఈ ఉద్యమంలో 300 మందికి పైగా అమరులయ్యారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్, జలగం వెంగళరావు లాంటి వారు తెలంగాణ తొలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించారని, అనంతరం ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ సైతం తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కాంక్ష తీర్చలేక పోయిందని, ఫలితంగా 2011 నుండి తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభమైందని, తెలంగాణ ఐక్య కార్యచరణ సమితి నాయకత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల తీవ్ర ఉద్యమం చేశారని, నల్గొండ జిల్లాకు చెందిన కాసోజు శ్రీకాంతాచారి తో పాటు, ఎంతో మంది యువకులు ప్రాణాలు కోల్పోయారని, తాను సైతం మంత్రి పదవికి రాజీనామా చేసి 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశానని తెలిపారు. తెలంగాణ ఉద్యోగులు, కార్మికులు, తమ ఉద్యోగాలను పణంగా పెట్టి 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేశారని, 2011 మార్చి 10 న మిలియన్ మార్చ్ పేరుతో లక్షల మంది ఉద్యమకారులు హైదరాబాదులో ప్రజలను కదం తొక్కారని, వంటావార్పు, సాగరహారం, ధర్నాలు చేసిన తీరును చూసి అప్పటి ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ శ్రీకృష్ణ కమిటీని నియమించిందని, అక్టోబర్ 2013 న కేంద్ర మంత్రిమండలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిసిందని, 2014 తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరులకు, మహిళలకు, రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు గౌరవాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ముందుకెళుతున్నదని తెలిపారు. హైదరాబాద్ కోటి లోని మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా, హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేర్లు పెట్టడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కోటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని, ప్రభుత్వ, ప్రభుత్వంగ సంస్థలు కొత్త ఉద్యోగాల కల్పనకు జాబ్ క్యాలెండర్ ను ప్రకటించామని, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు నుండి 10 లక్షల రూపాయలకు పెంచామని, మహాలక్ష్మి పథకం కింద నిరుపేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని , ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సైతం ప్రారంభించనున్నామని, నిరుపేదలకు గృహ జ్యోతి కింద నేలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చరిత్రలో కనివిని ఎరగని వీటిలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, నల్గొండ జిల్లాలో లక్ష 73 వేల రైతు కుటుంబాలకు 1433 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా కష్టపడి నల్గొండ జిల్లా రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రజాగాయకుడు గద్దర్ పేరిట సినీ అవార్డులను ఏర్పాటు చేశామని, అందే శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, బహుజన ప్రజారాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని, మహిళలకు పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశామని, పారిస్ పారా ఒలంపిక్ లో పథకం సాధించిన తెలంగాణ బిడ్డ జీవంజి దీప్తికి కోటి రూపాయల పారితోషకాన్ని ప్రభుత్వం ఇవ్వడమే కాకుండా 500 గజాల ఇంటి స్థలాన్ని సైతం ఇచ్చిందని, ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ప్రకటించామని అన్నారు. నల్గొండ జిల్లా ప్రజల కష్టాలను తీర్చేందుకు తను స్వయంగా వారానికి ఒక రోజు ప్రజా దర్బార్ నిర్వహించి వారి కష్టాలను తీర్చడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణం కోసం ఇటీవల అమెరికా వెళ్లి టన్నెల్ బోరింగ్ రిపేరికి చర్యలు తీసుకోవడం జరిగిందని త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రాష్ట్ర మంత్రి ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రితో, ఇతర ప్రజాప్రతినిధులందరితో కలిసి పరిశీలించనున్నామని మంత్రి వెల్లడించారు. నల్గొండలో కరెంటు మోటార్లు మోటర్ లేని వ్యవసాయం చూడాలన్నదే తమ అభిమతమని, బ్రాహ్మణ వెల్లేముల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను సస్య శ్యామలం చేస్తామని అన్నారు. 275 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల, 20 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాల నిర్మించుకుంటున్నామని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సైతం నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర దశ, దిశను మార్చే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సర్వం సిద్ధంగా ఉందని, అలాగే రాష్ట్ర అభివృద్ధిలో సూపర్ గేమ్ చేంజర్ గా రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం విలువనుందని, నల్గొండ జిల్లా ప్రజలకు ముఖ్యమైన జాతీయ రహదారి 65 హైదరాబాద్- విజయవాడ నిత్య ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని విస్తరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, 541 కోట్ల రూపాయల అంచనా తో ఆందోల్ మైసమ్మ నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు కొత్త టెండర్లను పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 2024 -25 సంవత్సరంలో 241.90 కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిలు, మూడు భవనాల మరమ్మతులకు 512 కోట్ల 81లక్షల రూపాయలు మంజూరు చేసామని చెప్పారు. జిల్లా సర్వతో ముఖాముఖివృద్ధికి జిల్లాలోని ప్రతి ఒక్కరు తన సహకారం అందించాలని మంత్రి కోరారు. అంతకుముందు మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్లు టీ. పూర్ణచంద్ర, జే శ్రీనివాస్ ,అదనపు ఎస్పి రాములు నాయక్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..




అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ అదాలత్ కూడలిలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూలను సమర్పించి అంజలి ఘటించారు.అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జాతీయ గీతాలాపన అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని బుడమర్సు



గ్రామానికి చెందిన హరిజన చిన్న మద్దిలేటి (42) సోమవారం రాత్రి బీరు బాటిల్ నందు పురుగుల మందు కలుపుకుని తాగడం జరిగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు జనరల్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రధాని మోడి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో మంగళవారం సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీపై, ప్రధాని మోడీపై నమ్మకంతో దేశ ప్రజలు మూడోసారి బీజేపేకి కేంద్రంలో అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు.

# చరిత్రను వక్రీకరించడం అన్యాయం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ లోని ఎమ్మెల్యే



నివాసం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిందని, ప్రజాపాలన దినోత్సవం పేరిట చరిత్రను వక్రీకరించడం అన్యాయమన్నారు. అందుకే జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు దూరంగా ఉన్నామన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో తెలంగాణ పరిపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున జాతీయ పతాకాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రజా ప్రభుత్వ గ్యారంటీ పథకాలు వస్తాయని త్వరలో పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందచేస్తాం అన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకల జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, టి.ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, గౌరవ కలెక్టర్



శశాంక, ఇతర ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహా ఏర్పాటును నిరసిస్తూ తెలంగాణ తల్లికి పాలాభిషేకం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలో మంగళవారం రోజున తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం స్థాపించే దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన చర్య అని తెలంగాణ తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషించే విధంగా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా దాదాపు 1200 మంది యువకుల ఆత్మబలిదానాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకుడి విగ్రహాన్ని తెలంగాణ ప్రజల గుండె అయినా సచివాలయ ఎదుట తన పదవిని కాపాడుకోవడానికి తన యొక్క బానిస మనస్తత్వాన్ని తెలంగాణ ప్రజల పైన రుద్దడానికి ప్రయత్నించి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టించడం జరిగింది. దీన్ని ఆత్మగౌరవం గల ప్రతి తెలంగాణ పౌరుడు తీవ్రంగా ఖండిస్తున్నారు తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ



గౌరవాన్ని ఢిల్లీ వాడల్లో తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు అప్పారావు, జగదీశ్వర్, ఇబ్రహీంపట్నం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బుగ్గ రాములు, మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ సర్పంచ్ జంగయ్య, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జర్కోని రాజు, ఉద్యమకారులు లింగం, శ్రవణ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి గులాంగిరి కోసమే రాజీవ్ విగ్రహం

## కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమే, అని ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారు. రాజీవ్ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్యఅని, రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లాకార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పాలభిషేకాలు నిర్వహించారు. పూల మాలలు వేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ లో ఎక్కడ ఏర్పాటు చేసిన అభ్యంతరం లేదని, మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామని అన్నారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ ఈ చర్యలకు తున్నాడని తెలంగాణ సమాజం ఈ చర్యలను హర్షించదని అన్నారు, రాబోయే రోజుల్లో అక్కడ



తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా ప్రతిష్టించి తీరుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నాయిముద్దీన్, జానకిరాములు, రవీందర్ రావు, విక్రమ్, ఖలీల్, రాజు, అఫ్జల్, పరుశురాములు, రామ్మూర్తి, రఘు, మహేష్, విజయ్, రాము, మహమూద్, ఫాతిమా చారి, శంకర్, అనిల్, దేవమ్మ, సర్దార్, సుధాకర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, సుమన్, వీరు, వాసు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినికి క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలి

## 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ సయ్యద్ రజలి..

**అక్షర విజేత కాజిపేట్** గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ 15 సంవత్సరాలు అధికారంలో లేకున్నా అధికార పార్టీ తప్పుడు కేసులు బనాయించిన ఎన్ని ఒత్తిళ్లు తెచ్చిన బెదిరింపులకు భయపడకుండా అధికార పార్టీని ఎదిరించి అనునిత్యం ప్రజల్లో ఉంటూ నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకుంటున్న నాయకుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి తెలంగాణ



క్యాబినెట్లో కచ్చితంగా మినిస్టర్ పదవి ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల్ల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పెద్దలందరిని, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ సయ్యద్ రజాలి కోరుతున్నట్లు ప్రకటనలో తెలిపారు

అక్షర విజేత

# రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేసి చూడండి.

మీ అంతు చూస్తాం.

టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి



అక్షరవిజేత ఎల్కతుర్తి సచివాలయం లో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ పై కొందరు చిల్లర మల్లరగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. తెలంగాణలో కోట్లు దోచుకున్న వాళ్లు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే హక్కు లేదని పేర్కొన్నారు. మోతిలాల్ నెహ్రూ దేశ స్వతంత్రం కోసం వేలకోట్ల తన ఆస్తిపాస్తులను త్యాగం చేశారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని నెహ్రూ దూరదృష్టి పాలనలతోనే దేశంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. దేశ స్వతంత్రం కోసం సర్వం త్యాగం చేసింది గాంధీ కుటుంబమని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత వేలకోట్లు దండుకున్నది గత బిఆర్ఎస్ పాలకులు అని ధ్వజమెత్తారు. ట్విట్టర్ పిట్టర్ లో ఉండే ఓ సన్యాసి ప్రగల్బాలు పలుకుతున్నారని, నీకు దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసి చూడు నీ అంత చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి మీకెందుకు గుర్తుకు రాలేదని, అప్పుడు విగ్రహం ఏర్పాటు చేయాలనే సోయి ఎక్కడకు పోయిందని బొమ్మనపల్లి అశోక్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదనిబొమ్మనపల్లి అశోక్ రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ శ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ. నాగరాజు. సుంచు చంద్రయ్య, రావుల సదానందం, బ్లాకు కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు, బాబా భాయ్, సయ్యద్ రజాలి, తౌటం రవీందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, కరాబు రాజేశ్వర్ రావు, బండారి జనార్ధన్ గౌడ్, రహీమున్నిస్సా బేగం, సుగుణాకర్ రెడ్డి, సిరిల్ లారెన్స్, తాళ్ళపల్లి సుధాకర్, మొహమ్మద్ జాఫర్, సత్తు రమేష్, బి. శ్రీధర్ యాదవ్, షేక్ అజ్గం పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ అదాలత్ కూడలిలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూలను సమర్పించి అంజలి ఘటించారు.అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జాతీయ గీతాలాపన అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల వారికి చేయూతనందించేందుకే విశ్వకర్మయోజన పథకం

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి చేయూతనందించేందుకే విశ్వకర్మయోజన పథకాన్ని తీసుకవచ్చిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని పాత గంజ్ లో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న పార్టీ కేవలం బీజేపి అని అన్నారు. చేతి వృత్తుల వారికీ చేయూతగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మయోజన పథకాన్ని తెచ్చి అన్ని వర్గాల చేతివృత్తుల వారిని ప్రోత్సాహించడం జరిగిందన్నారు. చేతివృత్తుల వారికీ నైపుణ్యత ఉచిత శిక్షణ, 500 రోజువారీ ఉపకార వేతనం, ఎటువంటి గ్యారంటీ లేకుండా బ్యాంకు నుండి రుణలు అందిస్తూ అన్ని వర్గాల చేతివృత్తుల వారిని, కుల వృత్తులను ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సంఘ్ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు దక్కించుకున్న ముస్లిం దంపతులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధిఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం భట్టుపల్లిలో మత సామరస్యం వెల్లి విరిసింది. గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను వేలం పాటలో ముస్లిం దంపతులు దక్కించుకున్నారు. గ్రామానికి చెందిన అఫ్జల్ ముస్కాన్ దంపతులు రూ. 13,216లకు వినాయకుని లడ్డూను వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు.

## వివిధ గ్రామాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



అక్షరవిజేత,మోమిన్పేట్ : మోమిన్ పెట్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్కేపల్లి, హిజ్రాచిట్టంపల్లి , చక్రంపల్లి ,గ్రామాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం జరుపుకొని జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ తిరుపతమ్మ కారోబార్ విట్టల్ రెడ్డి నాయకులు బాబు రెడ్డి నర్సింలు మైపాల్ రెడ్డి నరసమ్మ లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## నిమజ్జనంలో పాల్గొన్న రామకోటి రామరాజు

భజనలలో, కీర్తనలతో గణపతుల నిమజ్జనం



అక్షర విజేత గజ్వేల్:వినాయక నిమజ్జనం మంగళవారం నాడు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిమజ్జనం జరిగింది.ఈ నిమజ్జన కార్యక్రమంలో గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 రోజుల పాటు భక్తి, శ్రద్ధలతో పూజించామని, చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు, భజనలతో గణపతిని చిన్న, పెద్ద తేడా లేకుండా గంగమ్మ చెంతకు నిమజ్జనానికి తీసుకురావడం సంతోషకరం అన్నారు.

అక్షర విజేత

## ఎస్పై నీ సన్మానించిన రామ్ దళ్ యూత్



**అక్షరవిజేత,గాంధారిబీ**గాంధారి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరిపినందుకు ఎస్పై ఆంజనేయులు నీ సన్మానించిన రామ్ దళ్ యూత్ సభ్యులు.. అదేవిధంగా నిమజ్జానికి సహకరించిన పోలిస్ శాఖ, విద్యుత్ శాఖ , అగ్నిమాపక సిబ్బంది , గ్రామ పంచాయితీ శాఖ లా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రామ్ దళ్ సభ్యులు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహేష్ ,సాయి అజయ్ ,ఆదర్శ్, గంగాధర్, రాజశేఖర్ ,గంగుల్లి, పాల్గొన్నారు..లి

## : వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభం...

మెదక్ జిల్లా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం...

ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లాంఛనంగా ప్రారంభించారు...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**మెదక్ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు మెప్మా పీడీ ఇందిరా, మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, ఈడియం సందీప్ సంబంధిత లబ్ధిదారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో రూ.10 లక్షల కోట్లతో రూ. కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని పట్టణంలో నివసించే పేదలకు మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు

## ఆర్థిక సహాయం అందించిన మహాత్మ చైతన్య వేదిక

**అక్షర విజేత వెంకటాపురం:** వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన ఎర్రం రాంబాబుకు ఆయన అనారోగ్యం ఉండడంతో పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించారు వైద్య పరీక్షలు పరిశీలించిన వైద్యులు ఎర్రం రాంబాబుకు నోటి క్యాన్సర్ వ్యాధి వచ్చిందని అక్కడి డాక్టర్లు నిర్ధారించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రం రాంబాబుకు మహాత్మ చైతన్య వేదిక సంస్థ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. స్పందించిన మహాత్మ చైతన్య వేదిక అధ్యక్షులు చిడెం రవికుమార్, ఆయన మిత్రబృందం సహకారంతో ఎర్రం రాంబాబుకు 20వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్లూరి రఘురాం, బొల్లె సునీల్ బట్ట రాజేష్, కొప్పుల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయికి ఎదిగిన ప్రధాని నరేంద్రమోడీ

–అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** భారత మాత ముద్దు బిడ్డ, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందు తీసుకవెళ్తున్న నాయకుడు, మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ ప్రస్తుతం ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా బీజేపి పార్టీ ఆధ్వర్యంలో సేవ పక్వాడ కార్యక్రమాలు దేశమంతటా నిర్వహించడం జరుగిందన్నారు. జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి దోహదపడాలి

–అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి దోహదపడాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ పరంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వృత్తి నైపుణ్యం పెంపొందించడం తోపాటు, వారికి ఉపాధి కల్పించి ఆర్థిక చేయూత అందించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత దేశ పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కాణం విశ్వకర్మ అని కొనియాడారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వ కర్మ వేడుకలను అధికారికంగా నిర్వహిసస్తోందని అన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వకర్మ పథకాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన అన్ని కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చని సూచించారు. ఈ పథకం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేయూత అందించడం జరుగుతుందన్నారు. కాగా, ప్రభుత్వం విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం ఎంతో హర్షణీయం అని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆయా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలు ఉత్తమ సేవలు అందించాలి...

నిర్లక్ష్యపు ఉద్యోగులకు వార్నింగ్...

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**మెదక్ జిల్లా కౌడిపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగులతో ఆరోగ్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.మందులు నిల్వ ఉంచే గదిని పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సదుపాయాలపై పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకోసమే ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు.వారం రోజుల్లో ఇక్కడ ఉన్న అన్ని సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామన్నారు.ఇద్దరు సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోఆల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రారంభించారు .ఈ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంబ ఆదేశానుసారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు సూచనతో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చే మహిళా కాంగ్రెస్ 40వ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 100 రూపాయల రుసుముతో మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు చొప్పదండి



కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ ఛైర్ పర్సన్ గుర్రం నీరజ ,జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ల కవిత , చొప్పదండి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప , మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

అక్షర విజేత

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి



అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోతెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని నేడు క్యాంపు కార్యాలయం లో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వంలోనే సుపరిపాలన అందిస్తున్నామని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగులను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# నరసన్నపేట గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊడెం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమింపబడిన మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్వేత నారంరెడ్డి అశోక్ రెడ్డి మాధవరెడ్డి శ్రీకాంత్ భాస్కర్ మల్లేష్, గ్రామ పరిశుద్ధ కార్మికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విమోచన దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

అక్షర విజేత,నారాయణఖేడ్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే నివాసం, తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ , నాయకులు అనంతరం ఎమ్మెల్యే జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్ డి ఓ , ఉన్నతాధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు , మున్సిపల్ కౌన్సిలర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత

అక్షర విజేత ఎర్రుపాలెం: ఎర్రుపాలెం రైల్వే నిలయం చుట్టుపక్కల గ్రామాలకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల రైల్వే ప్రయాణికులకు కేంద్ర బిందువు గా ఉన్నది.ఇంతటి ప్రాముఖ్యత కలిగిన రైల్వే స్టేషన్లో శాతవాహన ఎక్స్ప్రెస్ ను నిలుపుదల చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ మేనేజర్ ఆర్వి కాశిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎంతోకాలంగా శాతవాహన ఎక్స్ప్రెస్ ను ఎరుపాలెం రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేయాలని అనేక విజ్ఞప్తులు వినతలు ప్రజా ప్రతినిధులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఎర్రుపాలెం స్టేషన్ నుంచి తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అతి సమీపంలోనే ఉన్నందున,ఈ దేవస్థానానికి వివిధ దేశాల నుంచి,ప్రాంతాల నుంచి భక్తులు దైవ దర్శనానికి వస్తుంటారు. సరైన రైలు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. పీజీ విద్యార్థులు దూరవిద్యను అభ్యసించాలంటే సికింద్రాబాద్ వరంగల్ ఖమ్మం విద్యార్థులకు వ్యాపారస్తులకు వివిధ ప్రాంతాలు వెళ్ళుటకు శాతవాహన ఎక్స్ప్రెస్ అనువుగా ఉంటుందని, ఆర్థికంగా కూడా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందనీ రైల్వే ఆదాయం కూడా మెండుగా ఉంటుందని ప్రయాణికులు ఆకాంక్షిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి మదిర వరకు వచ్చి తదనంతరం ఆటోలకు అధిక చార్జీలు ఇచ్చి




ప్రయాణించవలసి ఉంటుందని ఆ సమయంలో అవి కూడా లేకపోతే బస్టాండ్ లోనే జాగారం చేసిన సంఘటనలు అనేకమన్నారు. జాతీయ రహదారికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంచికచర్ల, వీరులపాడు, జుజ్జూరు,అదేవిధంగా మైలవరం, నూజివీడు, గంపలగూడెం తదితర దూర ప్రాంత ప్రయాణికులు ఈ స్టేషన్ నుంచే ప్రయాణాలు కొనసాగిస్తారు. దేవస్థానం భక్తులకు,దూర ప్రాంతాల ప్రయాణికులకు అన్నిటికి నిలయమైన ఎర్రుపాలెం రైల్వే నిలయంలో శాతవాహన నిలుపుదల చేయటం ఎంతో శ్రేయస్కారమన్నారు.ప్రజల యొక్క ఈతి బాదలను దృష్టిలో పెట్టుకొని రైల్వే ప్రయాణికుల ఆకాంక్షను నెరవేర్చాలని సంబంధిత అధికారులను ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు

# తెలంగాణ తిరుగుబాటును ప్రపంచానికి చాటి చెప్పాం

– రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ తిరుగుబాటును ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత తెలంగాణ ప్రజలదని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు తెలంగాణ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించి ఉండే రోజ ఇది అని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయంలో "ప్రజా పాలనా దినోత్సవ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో ఈ సంబురాన్ని అధికారికంగా జరుపుకోలేదని, ఆనందంగా పండగ చేసుకోలేదని, ఒకరికి ఒకరు స్వేచ్ఛగా శుభాకాంక్షలు కూడా చెప్పుకోలేదని దుస్థితిని తెలంగాణ చవి చూసిందన్నారు. మన పోరాట చరిత్ర, మన పూర్వీకుల త్యాగాలు, మన రాష్ట్ర వారసత్వం, మన పండుగ అటువంటి శుభదినాన్ని కూడా అధికారికంగా జరుపడానికి గత పాలకులు ఇష్టపడలేదన్నారు. 1948 సెప్టంబర్ 17 కూలీ నుండి రైతు వరకు, కార్మికుడు నుండి శ్రామికుడి వరకు, ఆడబిడ్డల మొదలు నూనూగు మీసాల యువత వరకు ఆయుధాన్ని చేతపట్టి సాయుధ పోరాటం చేసి తెలంగాణకు బానిసత్వం నుండి పెత్తందారీ తనం నుండి రాచరికం నుండి విముక్తి కల్పించిన శుభదినం సెప్టెంబర్ 17 అని అన్నారు. ఈ రోజు త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఈ రోజు పోరాటాలకు స్ఫూర్తి అని, పెత్తందార్లపై తెలంగాణ తిరుగుబాటును ప్రపంచానికి చాటి చెప్పిన రోజని, ఇంత గొప్ప రోజు సందర్భంగా ప్రజాస్వామిక, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం మరొక్కసారి మనందరం పునరంకితం అవ్వాల్సిన సందర్భం వచ్చిందన్నారు. జూన్ 2, 2014 మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ చొరవతో ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న సోనియమ్మ సంకల్పంతో భౌగోళిక తెలంగాణ ఆవిర్భవించిన రోజని అన్నారు. ఏడు దశాబ్దాల పోరాటం ఫలించి, స్వరాష్ట్రం ఆవిర్భవించిన రోజైతే, నా దృష్టిలో జూన్ 2 కంటే తెలంగాణకు సెప్టెంబర్ 17 గొప్ప చరిత్రాత్మక దినమని అన్నారు. జూన్ 2 ప్రాధాన్యతను తగ్గించడం నా ఉద్దేశం కాదని కానీ, జూన్ 2 కు స్ఫూర్తి సెప్టెంబర్ 17 అని ఎందుకంటే, సెప్టెంబర్ 17 నాడు తెలంగాణకు భౌగోళిక విముక్తే కాలేదని, బానిసత్వం నుండి కూడా విముక్తి లభించిందన్నారు. అందుకే అదే సెప్టెంబర్ 17 నాడు గత ఏడాది హైదరాబాద్ లో సోనియాగాంధీ నాయకత్వంలో విజయసంకల్ప భేరీని కాంగ్రెస్ మోగించిందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతోపాటు గత పాలనలో లోపించిన ప్రజాస్వామ్యాన్ని ఏడో గ్యారెంటీగా ఇస్తామని మాట ఇచ్చామని గుర్తుచేసారు. పదేళ్లు నియంతృత్వ పాలనలో విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రజాస్వామ్య గ్యారెంటీ కోసం పార్టీని గెలిపించి ప్రజా పాలనకు డిసెంబర్ 3, 2023 నాడు నాంది పలికామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మేం అధికారంలోకి రాగానే, ఇనుప కంచెలు తొలగించామన్నారు. స్వేచ్ఛకు ప్రాణం పోశామని, ప్రజాస్వామ్య బద్ధ పాలనకు నాంది పలికామని, సచివాలయం గేట్లు సామాన్యులకు తెరిచి ఉంచామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. పదేళ్లలో గత పాలకులకు వారి ఆత్మగౌరవం తప్ప ఒక్క ఎమ్మెల్యేకైనా, ఒక్క మంత్రైనా ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉండిందా? నాటి ప్రగతి భవన్ గేట్ల దగ్గర ప్రజాప్రతినిధులు పడిన అవమానాలు మర్చిపోదామా? ఒక కుటుంబ దయాదాక్షిణ్యాలపై తెలంగాణ బతకాల్సిన పరిస్థితికి కారణం నాటి పాలకులు కాదా? ఆ పరిస్థితి నుండి తెలంగాణ నేడు విముక్తి అయ్యిందన్నారు. సెప్టెంబర్ 17 నాడు మొదలైన పోరాటం డిసెంబర్ 3 నాటితో ప్రజా పాలనకు నాంది పలికామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలైందని, ఈ ఎమినిది నెలల్లో ఏన్నో సంక్షేమ కార్యక్రమాలు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. హైదరాబాద్ లో ఫోర్త్ సిటీకి శ్రీకారం చుట్టామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం ప్రవేశా పెట్టామని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. ఉచిత బస్సు పథకాన్ని ఇప్పటి వరకు రాష్ట్రంలో 87 కోట్ల మంది ఉపయోగించుకున్నారని, నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 4.58 కోట్ల మంది లబ్ధిపొందారని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 958 మంది పేదలకు ఉచిత వైద్యం లభించిందని అన్నారు. ఆడబిడ్డల కష్టం తీర్చాలనే రూ.1200 ఉన్న గ్యాస్ సిలెండర్ ను ప్రభుత్వం రూ.500 కే అందిస్తోందని, ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 2,25,992 మందికి మందికి లబ్ధి చేకూరిందన్నారు. పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్ కోసం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 14.31 లక్షల కుటుంబాలకు మేలు జరిగిందని అన్నారు. నిరుద్యోగుల జీవితాలకు భరోసా ఇవ్వడానికి జాబ్ క్యాలెండర్ తో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు తెచ్చి ఉపాధి, ఉద్యోగాలకు హామీ ఇస్తున్నామన్నారు. రైతులకు రూ.18 వేల కోట్లు ఖాతాలలో వేసి ఇప్పటికే 22 లక్షల పై చిలుకు రైతులను రుణ చేసి విముక్తులను చేస్తే ప్రతిపక్షలకు మింగుడు పడటం లేదని ఆయన దుయ్యబట్టారు. రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులకు సైతం దశల వారిగా రుణమాఫీ చేస్తుంటే, సహకరించాల్సిన ప్రతిపక్షం సహనం కోల్పోయి వెర్రెత్తిన వ్యవహారాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. గడచిన పదేళ్లలో నష్టపోయిన పంటకు పరిహారం అన్న ఊసే లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించామని, ప్రతి గింజా కొనేలా వ్యవస్థలను పటిష్ఠం చేశామని, ఈ సీజన్ నుండి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనబోతున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో నిజాం షుగర్స్ తిరిగి పునరుద్ధరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇటీవలే పద్మశాలీలకు రూ.290 కోట్లు బకాయిలు విడుదల చేశామని, తాజాగా గల్ఫ్ వెల్ ఫేర్ బోర్డు ఏర్పాటుకు సెప్టెంబర్ 17 ను వివాదం చేయాలని మరో ప్రతిపక్షపార్టీ ప్రజా ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తోందని ఆ పార్టీ వాళ్లు అంటున్నారని, అసలు చరిత్రలో మీ పాత్రే లేదని, మీ ప్రమేయం లేనే లేదని, తెలంగాణ చరిత్రలో మీకు స్థానం లేదని ఆయన అన్నారు. అలాంటి మీరు చరిత్ర గురించి మాట్లాడితే ఎలా? చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో మీ పార్టీ దూరి బుస కొట్టే ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. రాజకీయ విమర్శలకు ఇది వేదిక కాకపోవచ్చని కానీ, ప్రజల త్యాగాలను తక్కువ చేసే ప్రయత్నం చేసినప్పుడు మాట్లాడక తప్పదన్నారు. తెలంగాణ చరిత్రలో రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రెండు తలల పాము లాంటివని, ఒక పడగపై గత ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తెలంగాణ ప్రజలు వేటు వేశారని, ఇప్పుడు మరో పడగ రూపంలో ఇంకో పార్టీ బుస కొట్టే ప్రయత్నం చేస్తోందని అన్నారు. దీనిపట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలన్నారు. రాజకీయ అవకాశ ఎ మీరంతా ఆ దిశగా ఆలోచన చేస్తారని, ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తూన్నన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ దక్కన్ సర్దార్ గా పేరుగాంచి నిరంకుశ పాలనకు చరమగీతం పాడి పోరు సలిపిన యోధుడు జమలాపురం కేశవరావు అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మంగళవారం జాతీయ పతాకావిష్కరణ బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి మాడపాటి హనుమంతరావు, జమలాపురం కేశవరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆనాటి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను అవమానపరిచే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం పేరుతో ఉత్సవాలు జరుపుతామని చెప్పటం చరిత్రకు మసిబూసి మారేడు కాయ చేయటమని,ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించి నట్లే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరించటం బాధాకరం. 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం కూడా తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ కబంధ హస్తాలలో మగ్గిన నేపథ్యంలో తెలంగాణ విముక్తి కోసం 13 నెలల పాటు సాగిన చారిత్రక పోరాటాన్ని దేశభక్తులు త్యాగాలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకోవటం విచారకరమన్నారు .ఎవరు ఏమన్నా ఇది



ముమ్మాటికీ విమోచనమే ?నాటి చారిత్రక వాస్తవాలు తెలంగాణ ప్రాంత స్వతంత్ర సమరయోధుల త్యాగాలు నేటి తరానికి తెలియపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు,కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలువేరు సాంబశివరావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కోటేశ్వరావు,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రమేష్, మధిర పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు,వేల్పులు మోహన్ రావు,ఈశ్వరమ్మ, నర్సిరెడ్డి,జనసేన నాయకులు మిర్యాల నాగేశ్వరావు, వేమ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాక్షేమం బిజెపి లక్ష్యం భారీ లక్ష్యంతో దూసుకుపోతున్న సభ్యత్వం బీజేపీ మాజీ ఎంపీ బిబి పాటిల్

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** ప్రజాక్షేమం బిజెపి లక్ష్యమని రాష్ట్రంలో దేశంలో సభ్యత్వంలోబీజేపీ పార్టీ దూసుకుపోతుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ సోమారం పట్టణంలోనీ అశోక్ లాడ్జిలో ముఖ్య బిజెపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలోబీజేపీ ప్రభుత్వం మళ్లీ రావడానికి కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. సభ్యత్వం గురించి ముఖ్యముగా చర్చ జరిగింది . బీజేపీ ప్రపంచం లో నే ఎక్కువ సభ్యత్వం కలిగిన అతి పెద్ద పార్టీ అని వివరించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం 2024 లో జరిగే బిజెపి సభలు యెక్కువ సంఖ్య లో ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు . బిజెపి కార్యకర్తలకు నేను అండగా ఉంటానని యేటువంటి సమస్య వచ్చినా చూసుకుంటానని హామీ ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బస్వరాజ్ , అరుణ్‌రాజ్ శేరికార్ గారు, రాజు రాథోడ్ , జిల్లా ఉపాధ్యాయులు రామకృష్ణ , నారాయణఖేడ్ కో కన్వీనర్ నగేష్ యాదవ్ , మండల అధ్యక్షులు , పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యగారు.



# -ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజాపాలన గురించి ప్రసంగించారు తరువాత జాతీయజెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నండ్రు రమేష్. చిన్నంశెట్టి సత్యనారాయణ. నార్లపాటి రాములు. పణి. బాబి. నరేష్. అధికారులు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**అక్షర విజేత: చిగురుమామిడి:** సర్వ సృష్టి మనగడకు కారణభూతుడైన విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానకి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణమాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్ ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ ముఖ్య బాధ్యులు పోలోజు సదాచారి, రాంపల్లి వెంకట చారి, కందుకూరి సత్యనారాయణ, వేమునూరు సంపత్, రంగు రాజేందర్, పోలోజు




వెంకటరాజం, కొత్తపెల్లి శ్రీకాంత్, రామోజీ కృష్ణమాచారి, చొప్పదండి సదాచారి, సిలుమోజు శ్రీకాంత్, రాజు, విష్ణు, లక్ష్మీనారాయణ, రాజయ్య, విశ్వపతి వెంకటేష్, కందుకూరి సత్యనారాయణ లక్ష్మణ్, శ్రీరామోజు రాములు, మణికంఠ, జగదీశ్వర్,శ్రీనివాస్, సంపత్, రాములు, రాజయ్య, సత్తయ్య, సదాచారి, బ్రహ్మాచారి,రవీంద్ర చారి వివిధ సంఘాల నాయకులు కంది తిరుపతి రెడ్డి, శ్రీమూర్తి రమేష్, కాశవేణి నరసయ్య జీల సంపత్, గందే సంపత్, నునుగొప్పుల ఐలయ్య,గందే రమేష్,బొల్లి శ్రీనివాస్, ఎనగందుల లక్ష్మణ్, కాపాటి ,రాజయ్య, శ్రీనివాస్, తిరుపతి,రాజు,వెంకటేష్,కొండయ్య, చంద్రయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలు ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం పెద్ద పీట

## ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో కోళ్ల పిల్లల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**అక్షర విజేత,నారాయణఖేడ్:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే డాక్రా గ్రూపు మహిళ సంఘాలకు మంగళవారం కోడి పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా చాలామంది మహిళలకు ఉపాధి లభిస్తుంద నీ, ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెరటి కోళ్లను ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలక సంఘాలు సద్వినం చేసుకోనీ, ఆర్థికంగా ఎదగాలన్నారు. అలాగే కుట్టు మిషన్ కుట్టే వాళ్లకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంగన్న వకిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, దత్తు గౌడ్ , ఐకెపి ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి వైద్యానికి పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆర్థిక సాయం



**అక్షర విజేత,నారాయణఖేడ్** నారాయణఖేడ్ పట్టణానికి చెందిన చిన్నారి అన్విత్ వైద్యానికి ప్రగతి విద్యాలయం పూర్వ విద్యార్థుల మిత్ర బృందం విజయ్, అనిల్, అన్వేస్, శివ , కన్నయ్యలు విరాళాలు సేకరించి సుమారు 1,18,000 రూపాయలను చిన్నారి తండ్రి పూసిని రాజుకి అందజేశారు. ఇంకా ఎవరైనా విరాళాలు పంపదల్చుకుంటే చిన్నారి తండ్రి o91 94418 06239 ఈ నెంబర్ కి ఫోన్ పే లో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు.

# మసీదు వాడ లో అన్నప్రసాదం.

**అక్షర విజేత బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండలం



కొడవటూరు గ్రామంలో మసీదు వాడ లోని గణనాథుని వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అన్న ప్రసాద ధాత గుజ్జుక శోభ అంజయ్య ను గణేష్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అభినందించడం జరిగింది.

అక్షర విజేత

## తెలంగాణ విమోచ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** మాజి ఎమ్మెల్యే మహా రెడ్డి



భూపాల్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించరు . అనంతరం జండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళు లు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ నాజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, కౌన్సిలర్ విట్టల్, కో ఆప్షన్ సభ్యులు లాయక్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మండల మైనార్టీసీ అధ్యక్షులు దస్తగిరి, నాయకులు సతీష్, సాయి యాదవ్, మచ్చేందర్, గౌరీ ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, మహేందర్ గౌడ్ ఉన్నారు.

## జెండాను ఆవిష్కరించినచెన్నారావు పేట ఎస్సై



**అక్షర విజేత చెన్నారావుపేట** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట ఎస్సై జి రాజేష్ రెడ్డి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా అమర వీరుల నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్, పోలీసులు,యాకయ్య,తదితర అధికారులు పాల్గొన్నారు.

## చారకొండ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్స

**ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా**



**అక్షరవిజేత,చారకొండ:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చారకొండ మండలంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వ్యవసాయ కార్యాలయం తదితర కార్యాలయంలో తో పాటు గ్రామాలలోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు,కార్యదర్శిల ఆధ్వర్యంలో జండా కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి లో గ్రామపంచాయతీ,ప్రభుత్వ పాఠశాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతితులు,గ్రామాలలోని మండల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,యువతి యువకులు పాల్గొన్నారు.

# మట్టి మనుషుల మహెూన్నత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**తెలంగాణ ఊసెత్తె అర్హత బిజెపికి లేదు – భాగం హేమంతరావు.**



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగిన మట్టి మనుషుల మహెూన్నతపోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సైనిక చర్యవలన నిజాం రాజ్యం తెలంగాణాలో విలీనం కాలేదని, ఆపరేషన్ పోలో కమ్యూనిస్టుల పై కుట్రతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. సాయుధపోరాట 76వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను బాగం హేమంతరావు అవిష్కరించగా, పార్టీపతాకాన్ని పోటుప్రసాద్ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం పైన పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు తాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక గిరిప్రసాద్భవన్లో పోటు ప్రసాద్ అధ్యక్షతనజరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ నిజాం పాలనలో అరాచకం రాజ్యమేలిందని, ఒక పక్క నిజాం సైన్యాలు, మరోపక్క జమిందారీ, జగీర్దారి గుండాలు దారుణాలకు పాల్పడేవారన్నారు. భూమి, ఆస్తిపై హక్కు నైజాం కు, వారి పాలకులకు మాత్రమే ఉండేదన్నారు. అప్పటికే ఆంధ్రమహాసభ నేతృత్వంలో గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్య వంతం చేసి ప్రజలకు రక్షణగా నిలుబడుతున్న సమయం దేశంకు స్వాతంత్ర్యం వచ్చినా నిజాం స్వతంత్రుడుగా ప్రకటించుకొని ఆజాద్ హైదరాబాదుగా కొనసాగదానినికి నిర్ణయించుకున్నాడని హేమంతరావు తెలిపారు. ఈ సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ 1947 సెప్టెంబర్ 11వ తేదీన సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిందన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో నాలుగున్నరవేల మంది బలి అయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరింగదని 3 వేల గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. నిజాం స్వాతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నా నోరు మెదపని ప్రభుత్వం కమ్యూనిస్టుల దాటికి నిలువలేక నిజాం సైన్యం తోక ముడిచిన సమయంలో నిజాం, అప్పటి నెహ్రూ ప్రభుత్వం కలిసి ఒక అవగాహనతో కమ్యూనిస్టు వ్యతిరేక కుట్రకు పాల్పడాయని ఆయన తెలిపారు. నిజాం రాజ్యస్థానే కమ్యూనిస్టుల రాజ్యం ఏర్పడుతుందని భావించి ఆపరేషన్ పోలో నిర్వహించారని హేమంతరావు తెలిపారు. ఆపరేషన్ పోలోలో నిజాం సైన్యానికి చెందిన ఒక్కరు కూడా మరణించలేదని, పటేల్ సైన్యాలు జనరల్ చౌదరి నాయకత్వంలో కమ్యూనిస్టులనే హతమార్చాయన్నారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే నిజాం ఆజాద్ హైదరాబాదు పేరిట ఇప్పటికీ ప్రత్యేక దేశంగా కొనసాగేదని, దేశంలో విలీనం లేదు, ఇప్పటి ప్రత్యేక రాష్ట్రం ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. భూమి సమస్య తెలంగాణ పోరాటం తరువాత ఎజెండమీదకు వచ్చిందని రాజకీయపార్టీల నినాదంగా మారి భూ సంస్కరణలకు అంకురార్పణ జరిగిందన్నారు. వేశ, భాషా, సంస్కృతిలో తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మార్పుతెచిందని, ప్రశ్నించే తత్వాన్ని ఇప్పటికీ సజీవంగా నిలిపిందన్నారు. నిజాం రాజుకు రాజభరణం ఇచ్చి సరహంతకుడు ఖాసీ రజ్వీని పాకిస్తాన్కు ప్రత్యే విమానంలో సాగనంపిన నెహ్రూ ప్రభుత్వం నిజాంకు అనుకూలమా, వ్యతిరేకమా ప్రజలు ఆలోచించుకోవాలని హేమంతరావు తెలిపారు. తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదని స్వాతంత్ర్య పోరాటంలోను తెలంగాణ సాయుధ పోరాటంలోను కనీస పాత్రలేని బీజేపీ చరిత్రను వక్రీకరించి మతం రంగు పులిమి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నదని హేమంతరావు ఆరోపించారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సైనిక చర్యకు పాల్పిడితే నిజాం, హిందు, జమీందారులు, జాగీర్దాలకు వ్యతిరేకంగా ముస్లింలు సహా సామాన్యజనం పోరాడితే ఇందులో మత పోరాటం ఎక్కడుందని హేమంతరావు ప్రశ్నించారు. సాయుధపోరాట వారసత్వం, తెలంగాణ విలీనం రెండు కమ్యూనిస్టులవేనని నాటి త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణాలకు ప్రజలపక్షాన పునరంకితమవుతామని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముజల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి అతాదేవి, కొండపర్తిగోవిందరావుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి**

**-పాల్గొన్న కలెక్టర్, సీపీ, రాజకీయ నాయకులు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్ అనిల్, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో నగర మేయర్ నీతూకిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు సీ.పీ కోటేశ్వరరావు, జెడ్పీ సీ.ఈ.ఓ ఉషా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్... ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ ఉషా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**అక్షర విజేత:చిగురుమామిడి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమేష్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏపియం మట్టెల సంపత్,మాజీ జడ్పీటిసి గీకురు రవీందర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి,వివిధ పార్టీల నాయకులు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్, చిట్టుమల్ల రవీందర్, పూదరి వేణు, ప్రభుత్వ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ నిరసన

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగు రోడ్డు లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తితే తుపాకులతో కాల్చితామన్న వారే నేడు రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానికి సిద్ధపడుతున్నారని.తెలంగాణ పేరు ఉచ్చరించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గెలిపించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం కరం అని 14 ఏళ్ల పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని వర్గాల ఆమోదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సెక్రటేరియట్.అమర జ్యోతి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పెద్ద కూడలిగా మార్చారు. ఆ కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని ఆలోచన చేశారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నేల్కొల్పడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టొద్దని మేము చెప్పడం లేదు కానీ ఆ స్థలంలో పెట్టకూడదని ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టాలిని. తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం దుర్మార్గమైన చర్య అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన 150 అడుగుల అంబేద్కర్



విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లైబ్రరీకి తాళం వేశారూ ఇది సరికాదు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. పోలీసుల అండతో చేస్తున్న దుందుడుకు దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నాయని. ఎన్నికలు జరిగి పది నెలలు పూర్తి అయిన గెలిచిన ఎమ్మెల్యేలు నిద్రమత్తులోనే ఉన్నారని. కనీసం రోడ్లు గోతులు కూడా పోర్చలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని. ఈ పది నెలల కాలంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలు చాలా తప్పు చేశామని తెలుసుకుంటున్నారుఅని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సూర్యప్రకాశ్రావు.సత్యవరపు సంపూర్ణ.జుజ్జూరు వెంకన్న బాబు. చిట్లూరి ఫణేంద్ర.మోటూరి మోహన్. రఘురాం.ఆసిఫ్.నక్క రాంబాబు.సోమని రాజా రమేష్. కలపాల సురేష్. తగరం హరి. గంధం ఆనంద్. చిప్పనపల్లి బజారయ్యా.తాళం సూరిబాబు. కలపాల దుర్గయ్య. తదితరులు పాల్గొన్నారు,

# సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ పూజలు


**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దుబ్బ ప్రాంతంలోని సార్వజనిక్ గణేష్ మండలి వద్దకు చేరుకుని పూజలు చేశారు. వినాయక నిమజ్జన శోభాయాత్ర రథం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు ఎమ్మెల్యేలకు, కలెక్టర్, సీ.పీ లకు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు సైతం కలెక్టర్ తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అక్కడే గల బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు బంటు గణేష్ జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అందంగా అలంకరించిన సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. భారీ విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేసే యంచ, ఉమ్మెడతో పాటు అన్ని మండల



కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. నిమజ్జోనోత్సవం సాఫీగా సాగేలా పర్యవేక్షించేందుకు సెక్టోరల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సరిపడా సంఖ్యలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేస్తున్నాయని, బారికేడ్లు, విద్యుత్ దీపాలు వంటి వసతులు నెలకొల్పామన్నారు. నిమజ్జన శోభాయాత్రను కలెక్టరేట్ తో పాటు సీ.పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ద్వారా కూడా తాము పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కాగా, శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేందుకు సహకరించిన ప్రజలందరికి ఈ సందర్భంగా సీ.పీ ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ ఎస్బిఐ బ్యాంకు ద్వారా సమాచారం కోరిన కాట కుమారస్వామి

**అక్షర విజేత చెన్నారావుపేట**చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం ప్రభుత్వ రైతు రుణమాఫీ నిధుల కోసం తనిఖీ కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం సీఈవో ఇంతకు మునుపు రాష్ట్ర కార్యాలయం డివిజన్ కార్యాలయం డిప్యూటీ సీఎం ని సమాచారం హక్కు చట్టం 2005 ద్వారా కోరడం జరిగింది హైకోర్టులో సమర్పించడం కోసం పూర్తి సమాచారం కోసం ఎస్బిఐ బ్యాంకు లావాదేవీల రైతు చెక్కుల విషయంపై సమాచారం కోసం చెన్నారావుపేట ఎస్బిఐ నందు ఆర్టిఐ యాక్ట్ ప్రకారం పది రూపాయల డిడిని ఆర్బిఐ రూల్స్ ప్రకారం జతపరచాల్సిన విషయం కోసం ఎస్బిఐ చెన్నారావుపేట బ్రాంచ్ అడుగగా సిగ్నల్ ప్రాబ్లం ఉంది అని తిరస్కరించగా వెంటనే నర్సంపేట బ్రాంచ్ నందు డీడీలు సేకరించి సమాచారం కోరడం జరిగింది సెక్షన్ 6(1 )ప్రకారం తనిఖీ చట్టం 2జె (1) ప్రకారం భారతదేశ పరుడైన నేను కోరుకున్న సమాచార అంశాలు 1. వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాని కి ఎన్ని ఎస్బిఐ అకౌంట్లు ఉన్నాయి, వాటి అకౌంట్లో ప్రభుత్వ నిధులు ఎంత జమయ్యాయి వాటి జాబితా జిరాక్స్ రూపంలో ఇవ్వగలరు.



2 వ్యవసాయ సహకార సంఘం సీఈవో ప్రభుత్వ అకౌంట్లో ప్రభుత్వ రుణమాఫీ నిధులు ఎంత రైతులకు ఇచ్చిన చెక్కుల జాబితా మొత్తం ఆరు నెలల స్టేట్మెంట్ ఇవ్వగలరు. 3 చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం నుండి ఎస్బిఐ బ్యాంక్ చెక్కుల తీసుకున్న రైతుల లిస్ట్ జిరాక్స్ రూపంలో ఇవ్వగలరు అని ఎస్బిఐ బ్యాంక్ చెన్నారావుపేట ను సమాచారం కోరిన సామాన్యుడు కాట కుమారస్వామి

# జిజిహెచ్ లో ప్రజాపాలన దినోత్సవం



### –సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విముక్తికై అమరులైన త్యాగమూర్తులను స్మరించుకుంటూ ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. మంగళవారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రజా పాలన ఉత్సవాలను పురస్కరించుకుని పతాకావిష్కరణ గావించి మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసి సురక్షితమైన పాలన మనకు అందించిన మహనీయులను స్మరించుకోవటం మన అదృష్టమని,వారి త్యాగాలను నేటి తరానికి తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణ్ రావు, శీలం వెంకటరామిరెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య,బాబురావు, అనిల్ కుమార్, మేరీ చెన్నయ్య, వెంకటనారాయణ,సరోజిని, భూషణం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అంకిల చత్రపతి చికిత్స పొందుతూ మృతి

**అక్షరవిజేత,చారకొండ:**మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన అంకిల్ల చత్రపతి(20)గత నెల 30వ తేదీన కల్వకుర్తి సమీపాన ద్విచక్ర హనంపై వెళ్తుండగా అదుపుతప్పి గాయాలయ్యాయి,ప్రమాద స్థలం స్థానికులు సమాచార ఇవ్వగా 108 అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చత్రపతికి తల కు తీవ్రమైన గాయం కావడంతో పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్టల్లో 15రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు.మృతిచెందరంతో గ్రామంలోని యువకులు,గ్రామ ప్రజలు శోకసముద్రంలో ఉన్నారు.యువకునికి గ్రామంలోని ప్రజలు,గ్రామ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.



అక్షర విజేత

## ఎస్సై కే.రాణిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు నూతన ఎస్సై కే.రాణిని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముంత మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు మహిళా ఎస్సైగా 29 సంవత్సరాల తర్వాత మొదటి సారి రావడం జరిగిందని ఆయన అన్నారు. మండల కేంద్రంలోకి మహిళా ఎస్సైగా రావడంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోశివ,వీరబాబు,కర్ణాకర్,మహేష్,క్రాంతి,శేఖర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ ద్వారా నిమజ్జన శోభాయాత్రను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వినాయక నిమజ్జన శోభాయాత్రను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ చేశారు. శోభాయాత్ర కొనసాగుతున్న తీరును, ఆయా ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులను వీక్షించారు. నిమజ్జనోత్సవం నేపథ్యంలో పోలీసులు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న తీరును నిశితంగా పర్యవేక్షణ జరిపారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, అవసరమైన చోట స్థానిక పోలీసులను కమాండ్ కంట్రోల్ స్టేషన్ నుండి అప్రమత్తం చేస్తూ ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో అట్టహాసంగా నిమజ్జన శోభాయాత్ర కొనసాగడం పట్ల కలెక్టర్, సీ.పీ జిల్లా ప్రజలకు, గణేష్ మండలి ప్రతినిధులకు ధన్యవాదాలు ప్రకటించారు. నిజామాబాద్ నగరంతో పాటు ఆర్మూర్, బోధన్ పట్టణాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో నిమజ్జనోత్సవ వేడుకలు జరుగుతున్న తీరును ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. శోభాయాత్ర సాఫీగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్, సీ.పీ వెల్లడించారు. భారీ విగ్రహాలు నిమజ్జనం చేసే గోదావరి పరీవాహక ప్రాంతాలైన బాసర బ్రిడ్జి, ఉమ్మెడ వద్ద అధునాతన సాంకేతికతతో కూడిన క్రేన్లు అందుబాటులో ఉంచామన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఫిషరీస్, ఫైర్ తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

–జెండా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు



**అక్షర విజేత ఖమ్మం :-** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 ను ఎలా నిర్వహించుకోవాలనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే ఈ రోజును కొందరు వీలిన ఇంకొందరు విమోచన దినోత్సవం అని సంబోదిస్తున్నారని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అందుకే ఈ శుభ దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. నాటి నిజాం నవాబుల రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలు 1948 సెప్టెంబర్ 17 విముక్తి పొందారని, నేడు కెసీఆర్ అనే నయా నిజాం నుండి తెలంగాణ ప్రజలు విముక్తి పొందారని తెలిపారు. నిత్యం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ఫరిడ విల్లుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని హామీలు అమలయ్యేలా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారెంటిలో రెండు గ్యారంటీ లను ప్రారంభించి చరిత్ర సృటించింది అని అన్నారు. ఆడ బిడ్డలకు తొలి ప్రాధన్యతగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. చివరి వరసలో పేదలకు కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎన్నడూ లేనంతగా మున్నేరు పరివాహక ప్రాంతంలో వరదలు సంభవిస్తే జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కంటి మీద కునుకు లేకుండా అధికారులను వెంట తిప్పుకుంటూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుకోవడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా మున్నెటి పరిసర ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. అనుకోని ఉపద్రవం సంభవిస్తే అండగా ఉండాల్సింది పోయి ప్రతిపక్ష నేతలు లేని పోని ఆరోపణలు చేసి పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయాలని చూసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం అని అది ఎవరి చేతను అప్రతిష్ఠ పాలు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడటమే తమ కర్తవ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్,మాజి మ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వర్లు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ ఎన్ టి యు సి సేవాదళ్, మైనారిటీ,ఎ స్సీ సెల్ అద్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య,రాష్ట్ర ఎ స్సీ సెల్ నాయకులు దర్జి చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,ఏలూరి రవికుమార్,నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,సంపటం నరసింహరావు, కమతం రామక్రిష్ణ,దివ్య, ప్రతిభారెడ్డి, కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్,మహమూద్, బండి నాగేశ్వరరావు, కందుల వీరబాబు, వై శ్రీశైలం, పర్వత శ్రీనివాస్,ఫరీద్ ఖాద్రి, వీరయ్య గౌడ్, షేక్ అబ్దుల్ రహమాన్, జహీర్ భాయ్, రజి భాయ్, గడ్డం వెంకటయ్య, బడేమియా,నుకారపు వేంకటేశ్వర్లు, దోన్వాన్ వెంకటరావు, అలి , గుడిపూడి వేంకటేశ్వర్లు, జానీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్ లో ప్రజాపాలన దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ప్రజాపాలన దినోత్సవంగా వేడుకలను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విలీనానికి ముందు తెలంగాణలో పాలకుల ఆరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సాయుధ పోరాటంలో ఆశువులు బాసిన అమరులందరికి నివాళులర్పించామన్నారు. తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో అసువులు బాసిన వీరులందరినీ స్మరించుకుంటూ వారికి నివాళులర్పిస్తూ ఆరోజు భారత దేశంలో హైదరాబాద్ రాష్ట్రాన్ని విలీనం చేసే ప్రక్రియలో పాత్రలేని వారు ఈరోజు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ విలీనం కోసం జరిగిన పోరాటం కులాలకు, మతాలకు మధ్య జరిగిన పోరాటం కాదని, అప్పటి పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి జరిగిన పోరాటమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో విలీనం చేసిన అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, హొంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, మంత్రి మండలి గుర్తుచేసుకుంటునే తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ తొలి మహిళా దశ ఉద్యమాలలో అసువులు బాసిన అమరవీరులందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హాందాన్ ,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, జిల్లా బిసి అధ్యక్షులు నరేందర్ గౌడ్, రం భూపాల్, బొబ్బిలి రామకృష్ణ, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మెన్డోరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, భీంగల్ మండల అధ్యక్షులు స్వామి, కమ్మార్ మండల అధ్యక్షులు రవి, జెజె నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెం గంగా ప్రసాద్, లవంగ ప్రమోద్, కేశ రాజు, పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయంలో మరియు పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీమతి వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై కి రాణి, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం బుచ్చన్న,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంజులా దేవి, బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో సిఆర్పి వెంకటేష్,ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శరత్, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రియాంక, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి విక్రమ్ జాతీయ జెండా ఎగరవేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బై బై గణేశా

-వైభవంగా గణనాథుని శోభాయాత్ర

-జెండా ఊపి రథయాత్ర ప్రారంభం

-ఘనంగా వినాయక రథయాత్ర



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** పదకొండు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడు వైభవంగా శోభాయాత్ర గానిమజ్జనానికి తరలి వెళ్ళాడు. పదకొండు రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనం మంగళవారం ఘనంగా ముగిసింది. నగరంలో గణేష్ నిమజ్జనం మంగళవారం ఘనంగా ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ముగిసింది. మధ్యాహ్నం 2 గంటలకు దుబ్బ వద్ద సార్వజనిక్ గణేష్ మండలి అధ్వర్యంలో నిమజ్జన రథయాత్ర ప్రారంభమైంది. సార్వజనిక్ గణేష్ మండలి అద్యక్షుడు బంటు గణేష్ నిమజ్జన రథం వద్ద పూజలు చేసి జెండా ఊపి రథయాత్రను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం బాల గంగాధర్ తిలక్ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సీపీ కల్మేశ్వర్, మున్సిపల్ కమీషనర్ మకరంద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్, మేయర్ దండూ నీతూకిరణ్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలునిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే మంగళవారం సార్వజనిక్ గణేష్ మండలి శోభయాత్ర రథాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. గణనాథుని దయవల్ల అందరూ కలిసి మెలిసి సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ వినాయకుడు అందరికీ సుఖ సంతోషాలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు మాట్లాడుతూ గణనాథుడు అందరికీ సుఖసంతోషాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. గణేష్ శోభయాత్రని శాంతి యుతంగా ఇన్ని నంవత్సరాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న సార్వజనిక్ కమిటీ సభ్యులకు వారికి సహకరిస్తున్న అన్ని శాఖల ఆధికారులకు అభినందనలు తెలిపారు. నగరంలో కొలువుదీరిక వినాయకులను శోభయాత్ర రథంపై ఉంచి మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు జరిపారు. సీపీ కల్మేశ్వర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్రను కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలపై ఆశీస్సుల రథాన్ని లాగడం సంప్రదాయంగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా ఎద్దుల జతలు ముందు రథయాత్ర కొనసాగింది. దుబ్బ నుండి గంజ్, గాంధీచౌక్, బర్మత్ పుర, గురుద్వారా, పెద్దబజార్, గోల్ హన్మాన్, పూలాంగ్ మీదుగా వినాయకుల బావి వరకు నిమజ్జన రథయాత్ర కొనసాగింది. దారి పొడుగునా ప్రజలు గణనాథులని దర్శించుకొని వీడ్కోలు పలికారు. ఎలాంటి ఆచాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు అడుగడుగునా నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటారు.

**భక్తిప్రపత్తులతో గణేష్ నిమజ్జనం...**

వాడవాడలా పదకొండు రోజులపాటు భక్తులతో పూజలందుకున్న వినాయకులను భక్తిప్రపత్తులతో నిమజ్జనం చేశారు. మంగళవారం ఉదయం నుంచి వాడవాడలా కొలుపుదీరిన వినాయకులను శోభయాత్ర ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఉత్సవాన్ని మండపం నిర్వాహకులు అనందోత్సాహ%శీ%గా నిర్వహించారు. భక్తుల శోభయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గణపయ్య మీఆశీస్సులు మాకు అందివ్వాలని ఆటుకులు, బెల్లం నైవేద్యంగా సమర్పించారు. తెలంగాణలోని నిజామాబాద్ గణపతి ఉత్సవాలు ప్రత్యేకతను దాటు కొనేలా గణేష్ నిమజ్జనం ఆదే ఒరవడితో సాగింది. ఉదయం నుంచి జిల్లా కేంద్రంలోని గణేష్ నిమజ్జన బావి వద్ద ఆధిక సంఖ్యలో గణేష్ విగ్రహాలు తరలివచ్చాయి. మూడు అడుగుల కంటే తక్కువగాఉన్నవినాయకులను వినాయక భావి వద్ద నిమజ్జనం చేయగా, భారీ విగ్రహాలను బాసరఉమ్మెడ కుతరలించారు. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాధుని నిమజ్జనానికి తరలివచ్చారు. భక్తుల కోలాటాలు, డప్పు చప్పుళ్లు వాయిద్యాలతో నృత్యాలతో వినాయక నిమజ్ణనం కొనసాగింది. వినాయక నిమజ్జన శోభాయాత్ర దుబ్బ నుంచి శివాజీ చౌక్ లలిత మహల్, రైల్వే గేట్ పాత గంజి 1 టౌన్, నెహ్రూ పాల్క్ బర్కత్, పుర గురుద్వారా, పెద్ద బజార్, ఆర్య సమాజ్ గోల్ హసుమాస్, పులాంగ్ చౌరస్తా, వినాయక్ నగర్ వినాయక బావి వరకు కొనసాగింది. రథయాత్రను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.

**ఉదయం నుంచి నిమజ్జనాలు.....**

వేడుకగా ఉత్సవాలు జరుపుకున్న వినాయకులు నిమజ్జనానికి తరలి వెళ్లారు, ఉదయం నుంచి ప్రారంభమైన నిమజ్జన యాత్ర రాత్రి వరకు కొనసాగింది. నగరపాలక సంస్థ ఉదయం నుంచి వినాయక నగర్ బావి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు, నిమజ్జన కార్యక్రమం సాఫీగా సాగేలా ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్వాగతం పలికిన సంస్కార భారతి......**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఈ సందర్భంగా గోల్ హనుమాన్ వద్ద సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వివిధ మండపాల వారికి అభినందనలు తెలిపారు. సంస్కార భారతి ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలో వెలసిన గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తమ గణేశ్ మండలి పురస్కారాలు జరిగిందని సంస్కార భారతి అధ్యక్షులు నరేంద్ర బాయ్ షా, కార్యదర్శి చామకూర శ్రీనివాస్ రెడ్డి, కార్య అధ్యక్షులు,గంట్యాల ప్రసాద్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ సుబేదార్, కందకుర్తి ఆనంద్, నగుర్తి శంకర్, సూరం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ప్రమాణాలలో నిజామాబాద్ నారాయణ పాఠశాల బేష్

-నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ విద్యార్థులకు విద్యాబోధనలో, విద్యా ప్రమాణాలలో 2023-24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిచి, ప్రతిభ కనబరిచిందని నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్ తెలియజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని నారాయణ గ్రూప్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్షర కన్వెన్షన్ మాదాపూర్ లో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ నుండి నారాయణ పాఠశాల అధ్యాపక బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాలల డైరెక్టర్ రమాదేవి, జీఎం గోపాల్ రెడ్డి, హాజరై నిజామాబాద్ నారాయణ బ్రాంచ్ ఏజీఎం శివాజీ పాటిల్, జోనల్ కోఆర్డినేటర్ కల్పన, ప్రిన్సిపల్ జోష్ణ, విపి అనిలా, ఏవో సురేష్ ను ప్రశంసించి ఘనంగా సత్కరించి నగదు పురస్కారం బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల నిజామాబాద్ ఏజీఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ పాఠశాల నిజామాబాద్ ముందంజలో ఉండే విధంగా కృషిచేసిన తమ నారాయణ నిజామాబాద్ బ్రాంచ్ అధ్యాపక బృందానికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతోపాటు ఏ లక్ష్యాన్ని ఎంచుకుంటారో ఆ లక్ష్యం వైపుగా తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే విద్యార్థులు అనుకున్న విద్యతోపాటు లక్ష్యాన్ని చేరుకునే స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. ఈ స్థాయిలో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిపిన అధ్యాపక బృందంకు సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.




## సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవా

**అక్షర విజేత నేలకొండపల్లి** సిపిఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంధా )పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం



అందజేయడం జరిగింది. అనంతరం సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ అకాల వర్షంతో రైతాంగం తీవ్ర నష్టం ఎదుర్కొన్నది. అంతేకాకుండా ప్రస్తుతం 20 రోజుల నుండి సాగునీరు అందక వరి నాట్లు ఎండిపోతున్నవి రైతంగం సుమారు 20 నుంచి 30 వేల రూపాయలు నష్టం జరుగుతుంది. పాలేరు నియోజకవర్గం రైతాంగం కష్టా, నష్టాలు అనుభవిస్తుంటే స్థానిక రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాత్రం పర్యటనలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు తక్షణమే రైతాంగానికి అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతంగానికి ఎకరాకు 30000 నష్టపరిహారం సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు, లేకపోతే పెద్ద ఎత్తున రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సిర్రా బిక్షం, ఐ ఎఫ్ టియు నాయకులుతోగటి నాగయ్య, అరుణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రజాపాలన దినోత్సవాన్ని ముగించుకున్న అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. విద్యుత్, భారీ నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 9/4=36 సామర్థ్యంతో హైడ్రోల్ పవర్ ఉత్పత్తి ప్రారంభించామని, ఇప్పటికి కూడా అలాగే ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ ల స్కామ్ తప్ప రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులతో చర్చించి విద్యుత్ సామర్థ్యాన్ని పెంచే విషయంలో చర్చ జరిగిందన్నారు. కెనాల్ వెడల్పు పెంచడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి పెంచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. త్వరలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్యాకేజ్ 20.21.22 పై చర్చ చేయడానికి వస్తున్నారని, అదే సమయంలో ఇక్కడ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి విషయంలో కూడా చర్చించి దీని సామర్థ్యం పెంచుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, కాని బిఆర్ఎస్ శ్రేణులు రైతులను మోసం చేస్తూ వచ్చిందని మళ్ళీ మోసం చేయాలని చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందిస్తామని, గ్రామ గ్రామాన సర్వే చేసి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. రైతు భరోసా కూడా త్వరలో అందిస్తామన్నారు. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అవుతుందని, మళ్లీ ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు ఆంధ్ర, తెలంగాణ కలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలందరూ గమనిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ చరిత్ర ఇక ముగిసినట్టేనని అన్నారు.



## పాములపర్తి గ్రామంలో వినాయకుని దార్శించుకున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో వార్డ్ లో వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం వర్డ్ సభ్యులు అందరూ కలిసి వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, ఉప్పసర్పంచ్ పద్మనార్సింలు, లక్ష్మణ్ ,స్వామి, నాగరాజు పంతులు ,వేణుగోపాల్,నవీన్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.




అక్షర విజేత, చండూరు : చండూరు మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ ఆఫీసులో చైర్ పర్సన్ తో కల చంద్రకళ వెంకన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ , ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో మాధవరెడ్డి,పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాసరాజు, కోపరేటివ్ బ్యాంకులో సింగిల్ విండో చైర్ పర్సన్ కోడి సుష్మ వెంకన్న, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీను ల తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన బాలుడి కుటుంబానికి పరామర్శ

అక్షర విజేత, మోర్తాడ్ : చిట్టాపూర్ గ్రామంలో హత్యకు గురైన బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ అనే బాలుడిని ఇటీవల కొంతమంది దారుణంగా హత్య చేయడం జరిగింది. తీవ్ర దుఃఖంలో ఉన్న బాలుడి కుటుంబాన్ని మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. హత్య చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనాటి కమ్యూనిస్టుల వారసులే ఈనాటి పోరాటం స్పూర్తిని కొనసాగించాలి బత్తుల

**సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**



అక్షర విజేత బూర్గంపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎస్.కెఅబిదా. అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు చిట్యాల ఐలమ్మ ఫోటోకి సీనియర్ నాయకులు వై అప్పారావు

పూలమాల వేసి ఘనంగా వీర తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన 4000 మందికి అమరవీరులకు జోహార్లు జోహార్లు అని నినాదాలు ఇవ్వటం జరిగిందనిఆయన అన్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బత్తులవెంకటేశ్వర్లు. మాట్లాడుతూ, భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 3000 గ్రామాల్లో విస్తరించిందని 10 లక్షల భూమి వ్యవసాయ కార్మికులకు పేదలకు పంచిపెట్టిన కమ్యూనిస్టులని తెలిపారు.

ఈ పోరాటంలో వేలాదిమంది

వీర మరణం పొందారని కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమైన నాటి నుంచి పుచ్చలపల్లి సుందరయ్య చంద్ర రాజేశ్వరావు మరో ముగ్గురు తో తొలి సమావేశం జరిగిందని నిజాం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీగా 1941లో ఏర్పడిందని ఎర్రజెండా నాయకత్వంలో రైతంగం తిరుగుబాటు జరిగి ఉండకపోతే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారతదేశంలో

విలీనమయ్యే పరిస్థితి ఉండేది కాదన్నారు.

ఇది ఎర్రజెండా విజయమని ఆనాటి పోరాటం ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసం

నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదావ పట్టించి ఎన్నికల్లో ఓట్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు సెప్టెంబరు 17న చరిత్రలో ఏం జరిగింది దానికి ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పద మవు తున్నదో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేశ్వర్లు, ఆదురి నరసింహారావు బోళ్ల ధర్మ.మోహన్ సతీష్ వీరన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## ఆర్మూరు వంశపు జెండా... ఇందూరు నగరానికి అండ



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : ధర్మాన్ని, సంప్రదాయాలు కొనసాగించడటమే వారసత్వ సంపద నిజామాబాద్ లో బాలాజీ జెండాను బరువుతో కాకుండా భక్తితో మోయడమే ఆర్మూర్ వంశం యొక్క వారసత్వ సంపదగా కొనసాగిస్తున్నారు. నగరంలో జెండా పండుగను పూర్వికులు అయినట్టువంటి ఆర్మూర్ బక్కన్న, అతని అన్నదమ్ములు ఈ జెండా ఉత్సవాలు ప్రతి ఏడాది 11 రోజులు ఘనంగా జరుపుకునేవారు. ప్రస్తుతం వారి వారసులు అయినా తాము జెండా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆర్మూర్ శ్రావణ్ కుమార్ పటేల్ తెలిపారు.ఇందూరు నడి బొడ్డున జెండా బాలాజీ మందిర్ నుండి పూలాంగ్ వరకు వైభవంగా 11 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. జెండా ప్రాముఖ్యత ఏమిటంటే ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మా పూర్వికులు కాలంలో వర్షాలు సకాలంలో పడేవి కావని దాంతో ఈ జెండా బాలాజీ దర్శించడం వల్ల వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండాలని మహా భక్తుడు తూకొచి మహారాజ్ కాలినడకన తిరుపతి ని దర్శించారు.ఇలా 40 సార్లు దర్శించడంతో 41వ సారి కాలినడకన వెళ్లేసరికి అనేకమైన తూపాన్ వరదలు వచ్చినా సరే తూకోజి మహారాజ్ పట్టువదలక ఇంటి నుండి ఫోటోలతో స్వామి వారు వెంకటేశ్వర్లు ఫోటోతో కాలినడకతో ఇందూరు లో నడ్డిబొడ్డున జెండాగల్లి జెండా మందిరం అక్కడ నిద్రించిన సమయంలో సిర్నాపల్లి మహారాజ్ కి కలలో కనిపించి వెంకటేశ్వరా స్వామీవారు స్వప్నం లో మందిరాన్ని నిర్మించాలని చెప్పడంతో తెల్లవారుజామున సిర్నాపల్లి మహారాజ్ జెండాగల్లీ కి స్థలం వద్దకు వచ్చి స్వప్నం లో వచ్చి కళ ను తూకొజి మహారాజ్ చెప్పి నర్సాగౌడ్ ముందుకు వచ్చి ఈ స్థలంలో తూకొజి మహారాజ్ విగ్రహాన్ని స్థాపించి ఈ యొక్క జెండా ప్రాముఖ్యతను గుడిని నిర్మించడం జరిగిందన్నారు. చక్కర, తీపి, లడ్డు చాలా విషయాలతో వెంకటేశ్వరాల స్వామి కి చాలా ఘనంగా పూజిస్తామన్నారు. ముఖ్యంగా చక్కర తీర్థంగా ఈ యొక్క బాలాజీని కొలుస్తారని,కోరిన కోరికలు అడగగానే తీర్చి పవిత్ర పుణ్యస్థలంగా అంచెలు అంచెలుగా ఎదిగి రాష్టంలోని తెలంగాణ, ఆంధ్రా, మహారాష్ట్ర, కర్ణాటక నుండి జెండా జాతర లో పాల్గొంటారన్నారు. ఇలా 100 సంవత్సరాలు పైగా చక్కరా జెండా బాలాజీ జాతర నడుస్తూ ఉందన్నారు. ఇందూరులో జరిగే జెండా పండగకు ఆర్మూర్ వంశం ఆ బాధ్యతలను భూజల మీద మోస్తూ, తరతరాలుగా హైందవ సమాజానికి అది కూడా హిందువుల ఊరు ఇందూరుకు అండగా నిలవడం మా వంశానికి చేసుకున్న పుణ్య ఫలల్లో ఇది ఒకటి అని చెప్పవచ్చున్నారు.

## ఖరీఫ్ పంట కోసం నీటి విడుదల

**-వర్షాలు సంవృద్ధిగా కురియడంతో నీటి విడుదల**

**-ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**

అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలం ఉమ్మెడ గ్రామ శివారులో గల అర్గుల్ రాజారాం గూత్ప ఎత్తిపోతల నుండి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డితో కలిసి నీటిని విడుదలచేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని దయతో ఈ సంత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఖరీఫ్ పంట కోసం గుత్ప ఎత్తిపోతల నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. మొత్తం 34,650 ఎకరాలకు నీరు అందిస్తామని, దీని ద్వారా ఆర్మూర్, నందిపెట్, మక్లూరు, ఆలూరు, వెల్పూర్, జక్రన్ పల్లి రైతులకు నిరు అందుతుందని, చివరి ఆయకట్టు వరకు నీరు అందించే వరకు నీటి విడుదల ఉంటుందని అన్నారు. ప్రస్తుతం అయితే 545 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, అవసరం మేరకు మరింత నీటిని కూడా విడుదల చేస్తామని అన్నారు. రైతులు అధైర్య పడకుండా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు గిట్టు బాటు ధరను కల్పించాయని అన్నారు. అనంతరం ఉమ్మెడ గోదావరిపై వినాయక నిమజ్జ ఏర్పాట్లను పరిశీలించి రెవెన్యూ, పోలీసు అధికారులతో మాట్లాడి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, కొండూరు కాంగ్రెస్ డీసీసీ వైస్ ప్రసిడెంట్ పెంట ఇంద్రుడు, కాంగ్రెస్ మండలు ప్రసిడెంట్ మంద మహిపాల్, కొండూర్ మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీ పెంటర్ రాజు, కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత


# మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన జెండా ఆవిష్కరణ

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ బిజెపి పార్టీ కార్యాలయం ముందు సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మోర్తాడ్ మండల బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్బంగా మోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పాల నరేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ముందు, తరువాత తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి, పాలనలో ఏమైనా మార్పు వచ్చిందా అంటే రాలేదనే చెప్పొచ్చు అని ఆయన ఆరోపించారు. ఎందుకంటే నిజాం పాలనలో ప్రజలను నానాయాతనలను పెట్టిన భూస్వాములు, దేశ్ ముఖ్ లు, జాగీర్దారులు, తరువాత గాంధీ టోపీలు పెట్టుకొని నాయకులైపోయింద్రు అని ఆయన అన్నారు. సెప్టెంబరు 17 ను జరుపుకోవద్దంటే అంతకంటే మూర?త్వం ఇంకోటి ఉండదు. చివరగా ఏవడు ఒప్పుకొన్నా, ఒప్పుకోకపోయినా, చెప్పినా మరసంగ కూసున్న సరే 17 సెప్టెంబరు నిజాం నియంతృత్వాన్నుంచి, రజాకార్ల మత ఛాందసవాదం, మతతత్వం నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చినరోజు. ఇది నా తల్లి తెలంగాణకు స్వాతంత్ర్యం లభించి, భరతమాత ఒడిలో చేరిన రోజు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భోగ దేవేందర్, జైడి గంగారెడ్డి, మాజి ఎంపీటీసీ, యమ్మాజీ మురళీ గౌడ్, కర్నె లక్ష్మి నర్సయ్య, రముగౌడ్, బొడిగే మోహన్, కొమ్ముల మోహన్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులను వంచించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి..ప్రభాకర్ మాదిగ

అక్షర విజేత ఎర్రుపాలెం:ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన ఇండ్లను సమగ్ర దర్యాప్తు చేసి నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన దశలో స్థానిక సెక్రటరీ తన ఇష్టరీతిన వ్యవహరించి అనర్హులకు లబ్ధి చేకూర్చినట్లు ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం, కొత్తపాలె గ్రామస్తులు ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులులకు నష్టపార విషయంలో పక్షపాతం, వివక్షత ధోరణిలో మాకు అందకుండా చేసినట్లు వారు ఆవేదన చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ తక్షణమే ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి వరద బాధితులకు నష్ట పరిహారం విషయంలో నిజమైన లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చొప్పకట్ల పాలెం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నష్టపరం సరుకులు అందించకుండా అవి పంచాయతీ ఆఫీసులోని నిల్వ ఉంచడం వలన పనికి రాకుండా పోయాయి. దీనికి కారకులైన పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్య



వైఖరి నిదర్శమని వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ మాదిగ,రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యామ్ ప్రసాద్ మాదిగ,పల్లె కంటి సుధీర్ మాదిగ,బొక్క రమేష్ మాదిగ,పల్లె కంటి సత్యం,సామేలు ఆరుకుట్ల బాబురావు బాధితులు పాల్గొన్నారు

# వరద బాధితులను వంచించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి..ప్రభాకర్ మాదిగ

అక్షర విజేత ఎర్రుపాలెం:ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన ఇండ్లను సమగ్ర దర్యాప్తు చేసి నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన దశలో స్థానిక సెక్రటరీ తన ఇష్టరీతిన వ్యవహరించి అనర్హులకు లబ్ధి చేకూర్చినట్లు ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం, కొత్తపాలె గ్రామస్తులు ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులులకు నష్టపార విషయంలో పక్షపాతం, వివక్షత ధోరణిలో మాకు అన్యాయం జరిగినట్లు వారు ఆవేదన చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ తక్షణమే ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి వరద బాధితులకు నష్ట పరిహారం విషయంలో నిజమైన లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చొప్పకట్ల పాలెం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నష్టపరిహారంసరుకులు అందించకుండా అవి పంచాయతీ ఆఫీసులోని నిల్వ ఉంచడం వలన పనికి రాకుండా పోయాయి. దీనికి కారకులైన పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్య



వైఖరికి నిదర్శమని వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ మాదిగ,రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యామ్ ప్రసాద్ మాదిగ,పల్లె కంటి సుధీర్ మాదిగ,బొక్క రమేష్ మాదిగ,పల్లె కంటి సత్యం,సామేలు ఆరుకుట్ల బాబురావు బాధితులు పాల్గొన్నారు

# మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి..

## పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్..

అక్షర విజేత, నారాయణఖేడ్:ప్రధాని జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు.. పెద్ద శంకరంపేట్.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మంగళవారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణమే ధ్యేయంగా భారతదేశ అభివృద్ధికి ప్రధానమంత్రి నిరంతరం కృషి చేస్తున్నాడని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేదశ్రీ.. వైద్యులు శ్రీనివాస్.. వైద్య సిబ్బంది యాదయ్య. బుగుడాల సాయిలు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండల శ్రావణ్ కుమార్.. నాయకులు మంగళ కృష్ణ వెంకయ్య నారాయణ భూమేష్ రమేష్ శివ సాయిలు వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.

అక్షర విజేత, చండూరు : చండూరు మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.



మున్సిపల్ ఆఫీసులో చైర్ పర్సన్ తో కల చంద్రకళ వెంకన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ , ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో మాధవరెడ్డి,పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాసరాజు, కోపరేటివ్ బ్యాంకులో సింగిల్ విండో చైర్ పర్సన్ కోడి సుష్మ వెంకన్న, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీను ల తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఆర్మూర్ ఏసిపి బస్వారెడ్డి



అక్షర విజేత, ఆర్మూర్ : ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని బాల్కొండ, ముప్కాల్, వేల్పూర్, మెండోరా, కమ్మర్ పల్లి, మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్ మండల కేంద్రాల్లో ఆర్మూర్ ఎసిపి బస్వారెడ్డి పర్యటించి, ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, గణేష్ నిమజ్జోత్సవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కొన్ని మండలాల్లో మండపాల నిర్వాహకులతో మాట్లాడి గణేష్ నిమజ్జోత్సవం ప్రశాంతంగా జరిగేలా నిమజ్జోత్సవాన్ని జరుపుకోవాలని, పోలీసులకు వివిధ శాఖల అధికారులకు మండపాల నిర్వాహకులు సహకరించాలని ఏసిపి సూచించారు. ఆయన వెంట సిఐలు శ్రీధర్ రెడ్డి, నవీన్, ఆయా మండలాల ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

అక్షర విజేత, ఏర్గట్ల : మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు జరిగాయి. విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని ఎర్గట్ల విశ్వబ్రాహ్మణ, కంచరి సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. సృష్టికి మూలం విశ్వకర్మ అని విశ్వకర్మ భగవానుడి యొక్క నిరూపణ మహత్యం ఈ విశ్వసృష్టి అని భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని విశ్వబ్రాహ్మణ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ం అధ్యక్షులు సజ్జనపురవి, చిరంజీవి, వెంకటేష్, రమేష్, బ్రహ్మయ్య, రత్నయ్య, నరసింహాచారి, పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## ఎన్ సీ సీ లో బంగారు పతకం




అక్షర విజేత, ఎర్గట్ల : మండల కేంద్రానికి చెందిన సుధనవేని శ్రీనివాస్ గౌడ్ కుమార్తె సాత్విక ఎన్.సి.సి శిక్షణలో భాగంగా జాతీయస్థాయిలో బంగారుపతకం సాధించి తన ప్రతిభను చాటింది. జిల్లా కేంద్రంలో మహిళా కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సాత్విక ఎన్ సి సి శిక్షణకు ఎంపికై కాకినాడ అనంతపూర్ తమిళనాడులో శిక్షణ పొంది అనంతరం ఢిల్లీ వెళ్లి సాత్విక బృందం అక్కడ ప్రతిభను చాటి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సదనవేని సాత్వికను మండల ప్రజలు అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు



అక్షర విజేత నారాయణపేట తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు ధన్వాడ పట్టణంలోని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మకాం సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య గోవర్ధన్ మల్లయ్య విష్ణు సుదర్శన్ రాఘవేందర్ పాల్గొనడం జరిగింది

## ఒక లక్షనలబై ఆరువేల రూపాయలకు గణపతి లడ్డు దక్కించుకున్న. మహేందర్

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజవర్గం కందుకూరు మండలం ముచ్చెర్ల లో ముచ్చర్ల గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం 1,46000(ఒక లక్ష నలభై ఆరు వేలు)కు కైవసం చేసుకున్న ఊటు. మహేందర్. నవరాత్రులు పూజలు అందుకొని పవిత్రమైన లడ్డు ను ముచ్చర్ల గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ సిద్దాల రమణ లడ్డును ఊటు మహేందర్ కు అందజేశారు. లడ్డు వేలంలో ఆ గణనాథుడి లడ్డును 1,46000వేలకు ఊటు. మహేందర్ దక్కించుకున్నారు. మహిమ గల వినాయకుడి లడ్డు ను తీసుకోవడంలో సంతోషం ఉంది అన్నారు. ఆ గణనాథుడిని పూజిస్తే అష్టైశ్వర్యాలు కలిగి ఆయు ఆరోగ్యాలు కలిగి క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. హిందూ సమాజంలో హిందూ ధర్మానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు చేగురి బీరప్ప, మోగిళ్ళ కిషన్, తల్లోజి నందీశ్వర్, ఇంజమూరి రామచంద్రారెడ్డి, బక్క మల్లేష్ సిద్దాల శ్రీనివాస్, చేగురి మల్లేష్, బండ నరసింహ, బండ వెంకటేష్ కుమ్మరి వెంకటేష్, మేదరి ఆంజనేయులు, శ్రీశైలం, కుమార్, శ్రీకాంత్, యూత్ సభ్యులు గ్రామ భక్తజన బృందం పాల్గొన్నారు.



## ఘనంగా పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి



అక్కర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండల కేంద్రంలో పూలే విగ్రహము వద్ద దళిత సంక్షేమ సంఘం ఆద్వర్యంలో అద్యక్షుడు మల్లూరి రాజారాం అధ్యక్షతన పెరియార్ రామస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పే పేరియర్తమిళనాడులో శత్రుకులంతో మంగం జన్మించారు. పెరియార్ 90 ఎండ్లు వయస్సులో బహుజను హక్కుల కోసం ఉద్యమం చేప 'తెగారు. సమాజములో ఉన్న అసమానతలను వైశమ్యాలను చూసి 1907వ సం? లో సాంఘిక రాజకీయ ఉద్యమాలలో పాల్గోవడం ప్రారంభించారు. హక్కుల రక్షణ కాశం ద్రావిడ సంఘం ఏర్పడించినారు. ఈ సంఘం ద్వారా బహుజనుల హక్కులను సాధించడానికి అనేక కారక్రమాలను నిర్వహించారు. పెరియార్ మూఢ నమ్మకాలకి ఆధారం లేని ఆచారాలను నమ్మదీని పీడిత వర్గాల విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం నాస్తికత్వాన్ని ఆయుధంగా చేసుకోని బహుజన రాజ్య నిర్మాణములో కృషి చేసిన వారి పెరియార్ ఆనాడు సమాజములో ఉన్న అంటరానితనం మూఢ నమ్మకాలను బట్ట బయలు చేసినారు. కావున ఈ యువకులు ప్రజలు మహిళలు అందరు ఇయను ఆదర్శంగా తీసుకొని ముందుసాగాలి. ఈ కార్యక్రమంలో డి.బాబు రావు, మామిడి, గంగాధర్, యం.రవి, రాజు, కాశన్న మోర్తాడ్ మండల కమిటి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



అక్షర విజేత, ఏర్గట్ల : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకులు ఏర్గట్ల మండల కేంద్రంలోజాతీయ పతాకం ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతం భారత్ లో కలువకుండా స్వతంత్రంగా పాలించడం జరిగిందని నిజాం ప్రభుత్వం ప్రజలకు బొట్టు పన్ను,జుట్టు పన్ను విధిస్తూ,మహిళలను నగ్నంగా బతుకమ్మ ఆడించిన నీచమైన చరిత్ర నిజాం పాలన అని నిజాంరాక్షస పాలనకు వ్యతిరేకంగా రావి నారాయణ రెడ్డి,కొమురంభీం,చాకలి ఐలమ్మా లాంటి ఎందరో వీరులు పోరాడి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. చివరకు అనాటి హెూం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లాబాయ్ పటేల్ గారి సైనిక చైర్యతో గతిలేని పరిస్థితి లో నిజాం లొంగిపోయాడని ఆ నిజాం రాక్షస పాలన నుండి 1948 సెప్టెంబర్ 17 రోజు ముమ్మాటికీ విమోచనదినం కాక ఇంకేమీ అవుతుందని అన్నారు. విమోచనం తర్వాత కొన్ని జిల్లాలు కర్ణాటకలో,కొంత ప్రాంతం మహారాష్ట్రలో కలుపడం జరిగిందనిఆ రెండు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 17 ని విమోచన దినంగా జరుపుకొంటున్నారు కాని తెలంగాణలో ఓటూ బ్యాంక్ రాజకీయాలు చేస్తూ ఎంఐఎం, అసదుద్దీన్ కు భయపడి చరిత్రను దాచడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను విమోచనదినంగా జరపాలని భారతీయజనతాపార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణ రెడ్డి, కొండాగణాశ్యం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జక్కని వంశీ, ఆర్.శ్రీదర్, విట్టల్, గంగేష్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాగణేష్ నిమజ్జన శోభాయాత్ర



అక్షర విజేత, ఏర్గట్ల : మండలంలోని పలు గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను కన్నుల పండువగా కొనసాగుతుంది. నవరాత్రులలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులు ఈరోజు నిమజ్జనానికి బయలుదేరడం జరిగింది. డీజే చప్పుల్లతో యువకుల నృత్యాలతో ఆటపాటలతో ఆద్యంతం శోభాయాత్ర జననీరాజనం అందుకుంది. భక్తులు,యువకులు,మహిళలు మంగళహారలతో నిమజ్జనానికి బయలుదేరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గణేష్ మండపాల యూత్ లు ప్రత్యేక వస్త్రాలు ధరించి కనువిందుగా నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి బయలుదేరారు. గ్రామాలలో నిమజ్జనం చూడడానికి వచ్చిన ప్రజలరాకతో సందడి నెలకొంది. నిమజ్జనం నిర్వహించే స్థలాల వద్ద అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులపాటు వినాయకుని భక్తి శ్రద్ధలతో కొలిచి, అన్నదానాలు నిర్వహించి ఆటపాటలతో అలరించిన అనంతరం నిమజ్జనానికి బయలుదేరాడు. మండలంలోని నవ చైతన్య యూత్, ముదిరాజ్ యూత్, శ్రీ శివ మార్కండేయ పద్మశాలియూత్, రెడ్డి యూత్, ఫ్రెండ్స్ యూత్, యాదవ యూత్ ఇంకా పలువురు యువజన సంఘాలు ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించాయి. జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ అందరినీ చల్లంగాచూడలంటూ నిమజ్జనానికి బయలుదేరారు. పోలీసు సిబ్బంది నిమజ్జనం సజావుగా సాగేటట్టు భద్రతా చర్యలు తీసుకున్నారు.

## ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



అక్షర విజేత, ఏర్గట్ల : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో విమోచన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించుకొని, సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం నిజాం ప్రభుత్వంతో పోరాడిన తీరును పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి విద్యార్థులకు వివరించారు. నిజాం ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలకు ఇబ్బందులకు గురయ్యారని, హైదరాబాద్ రాష్ట్రం నిజం పాలన నుండి విముక్తి పొందిన తర్వాత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. దీనికి ప్రధానంగా ఎందరో వీరులు ఇది సాధించడానికి కృషి చేశారని వారందరినీ తలచుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రసాద్, పవన్, సమిత, శ్రీనివాస్, రాజేందర్, రాజనర్సయ్య, ఇందిరా, గంగాధర్, ప్రవీణ్ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# బాలాపూర్ గణేష్ శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అక్షర విజేత మహేశ్వరంప్రపంచంలోనే అతి ఖ్యాతిగాంచిన బాలాపూర్ భారీ గణనాథుడి లడ్డు వేలం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే .సబితా ఇంద్రారెడ్డి, వేలదిగా తరలివచ్చిన జనంఎమ్మెల్యే, మాట్లాడుతూ బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితికి అభినందనలు తెలుపుతూ ప్రపంచంలోనే ఖ్యాతిగాంచిన బాలాపూర్ వినాయకుడి లడ్డు అతి పవిత్రమైనదని ఎన్నో మహిమలతో కూడుకున్నటువంటి లడ్డు ప్రతి సంవత్సరం లక్షల్లో వేలం పాట పాడుతున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆ లడ్డు కొన్న వారి పైన మరియు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి పైన చల్లని చూపు ఉండాలని ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా అంచలంచలుగా తీర్చిదిద్దిన ఘనత బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అని అభినందించారు. అంతేకాకుండా నిమర్జనం ఊరేగింపు యాత్రలో అన్ని జాగ్రత్తలు పాటించి ముందుకు సాగాలని గణేష్ ఉత్సవ సమితిని కోరారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ సమితి అధ్యక్షులు, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టును, జల విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎస్సీ, మైనార్టీ, అడ్వైజర్ ఆఫ్ తెలంగాణ షబ్బీర్ అలీ ఆదిలాబాద్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో మంగళవారం సందర్శించి, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు తో పాటు, జల విద్యుత్ కేంద్రాన్ని షబ్బీర్ అలీ సందర్శించి పరిశీలించారు. 2007లో విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ పోచంపాడు లోని జలవిద్యుత్ కేంద్రంలో, జల విద్యుత్ కేంద్రంలో గల నాలుగో టార్బైన్ జల విద్యుత్ కేంద్రం ను ఆయన అప్పట్లో ప్రారంభించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంను షబ్బీర్ అలీ సందర్శించి, జెన్కో అధికారులతో చర్చించి విద్యుత్ ఉత్పత్తిపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం టార్గెట్ కు మించి నిరంతరం శ్రమిస్తూ అధికారులు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న అధికారులను, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అభినందించారు. అదనంగా మరింత విద్యుత్ ఉత్పత్తి చేయాలని, ఉత్పత్తికి అధికంగా చేయడానికి ఎలా చేయవచ్చు, అవసరాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. దీంతో జెన్కో విద్యుత్ అధికారులు షబ్బిరాలకి పలు విధి విధానాలపై సూచించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో పర్యటించి, నీటి నిల్వ, ఎగువ ప్రాంతం నుండి ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిపై, దిగువన ప్రాజెక్టు నుండి నీటిని వదులుతున్న విషయాలను రాష్ట్ర సలహాదారులు సభ్యులని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని, ప్రాజెక్టు అధికారులు, జెన్కో విద్యుత్ కేంద్రం అధికారులు, సిబ్బంది ఆయనకు పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రాజెక్టు అధికారులు, జెన్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా శిఖం భూములు కబ్జా...

## పట్టించుకోని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు



అక్షరవిజేత,షాబాద్కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా చెరువు శిఖం భూములను కొనుగోలు చేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం దామర్లపల్లి గ్రామంలో చెరువు శిఖం పట్టా భూమి సర్వే నంబర్ 227 లో వర్షాలు కురిసి చెరువు నీటితో నిండిన సమయంలో వదిలేసి చెరువులో నీరు లేని సమయంలో రైతులు భూములు సాగు చేసి పంటలు పండించుకుని జీవనం సాగించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఇటీవల కాలంలో భూముల ధరలకు రెక్కలు రావడం లాభాపేక్షతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొని సొమ్ము చేసుకుంటున్నారు. నిరుపేద రైతులు కూడా ఆర్థిక ఇబ్బందులు కుటుంబ పోషణ తదితర కారణాలతో తమకు ఉన్న భూములను అమ్ముకుంటున్నారు.శిఖం పట్టా భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు తక్కువ కొనుగోలు చేసి భూములతో వ్యాపారం చేసి సొమ్ము చేసుకుంటున్నారు. శిఖం పట్టా భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు కూడా ఉన్నాయి. భూములు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెల్ల కాగితాలపై కొనుగోలు చేసి చెరువు శిఖం భూమి సైతం కబ్జా చేసి భూమిని స్వాధీన పరచుకుంటున్నారు. ఓ పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ ఈ భూములను కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఇంత జరుగుతున్నా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు మాత్రం ఎవరి మామూలు వాళ్లకు ముట్టడంతో నోరు మెదపకుండా కూర్చుంటున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఓ ప్రైవేట్ సంస్థ వారు గ్రామంలోని అనేకమంది రైతుల నుంచి భూములను కొనుగోలు చేశారని తదనంతరం ఈ భూముల్లో వెంచర్లు ఏర్పాటు చేసి నిర్మాణాలు కూడా చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే



# నేడు ఏర్గట్లలో విద్యుత్ వినియోగదారుల పరిష్కారవేదిక

అక్షర విజేత, ఏర్గట్ల : విధ్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 18న ఏర్గట్ల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని ఇందులో మోర్తాడ్, ఎర్గట్ల, కమ్మర్ పల్లి, బషీరాబాద్ మండలాల విద్యుత్ వినయోగదారులు తమ విద్యుత్ సమస్యలను తెలపవచ్చని ట్రాన్స్ కో అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని పెనతెలిపిన గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ సబడివిజన్ మోర్తాడ్ వారు తెలిపారు.

# సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవా

అక్షర విజేత నేలకొండపల్లి సిపిఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ అకాల వర్షంతో రైతాంగం తీవ్ర నష్టం ఎదుర్కొన్నది. అంతేకాకుండా ప్రస్తుతం 20 రోజుల నుండి సాగునీరు అందక వరి నాట్లు ఎండిపోతున్నవి రైతంగం సుమారు 20 నుంచి 30 వేల రూపాయలు నష్టం జరుగుతుంది. పాలేరు నియోజకవర్గం రైతాంగం కష్టా, నష్టాలు అనుభవిస్తుంటే స్థానిక రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాత్రం పర్యటనలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు తక్షణమే రైతాంగానికి అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతంగానికి ఎకరాకు 30000 నష్టపరిహారం సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు, లేకపోతే పెద్ద ఎత్తున రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సిర్రా బిక్షం, ఐ ఎఫ్ టియు నాయకులుతోగటి నాగయ్య, అరుణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రజాపాలన దినోత్సవాన్ని ముగించుకున్న అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. విద్యుత్, భారీ నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 9/4=36 సామర్థ్యంతో హైడ్రోల్ పవర్ ఉత్పత్తి ప్రారంభించామని, ఇప్పటికి కూడా అలాగే ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ ల స్కామ్ తప్ప రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులతో చర్చించి విద్యుత్ సామర్థ్యాన్ని పెంచే విషయంలో చర్చ జరిగిందన్నారు. కెనాల్ వెడల్పు పెంచడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి పెంచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. త్వరలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్యాకేజ్ 20.21.22 పై చర్చ చేయడానికి వస్తున్నారని, అదే సమయంలో ఇక్కడ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి విషయంలో కూడా చర్చించి దీని సామర్థ్యం పెంచుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, కాని బిఆర్ఎస్ శ్రేణులు రైతులను మోసం చేస్తూ వచ్చిందని మళ్ళీ మోసం చేయాలని చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందిస్తామని, గ్రామ గ్రామాన సర్వే చేసి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. రైతు భరోసా కూడా త్వరలో అందిస్తామన్నారు. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అవుతుందని, మళ్లీ ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు ఆంధ్ర, తెలంగాణ కలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలందరూ గమనిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ చరిత్ర ఇక ముగిసినట్టేనని అన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethateluguDaily@gmail.com